26 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ


సంపుటి :07  సంచిక : 147 , పేజీలు : 12  వెల:రూ.5/-


SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com


velthuru Newspaper











# జూబ్లీహిల్స్ లో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గారికే బీసీల మద్దతు

- అగ్రకుల దురహంకారంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారు
- బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**
లక్ష కోట్ల రూపాయలు దోచుకున్న అగ్రకుల భూస్వామ్య వెలమ దొర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను వాళ్ల కుటుంబాన్ని రౌడీషీటర్ కుటుంబం అంటూ దుర్మార్గంగా అహంకారంగా మాట్లాడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నువ్వు నీ బిడ్డ నీ కొడుకు నీ అల్లుడు లక్షల కోట్లు దోచుకున్న దొంగలు మీరు లిక్కర్ మాఫియా మీరు .అందుకే ప్రజలు బుద్ధి చెప్పినారు నీకు ..నవీన్ యాదవ్ వారి కుటుంబం ఎప్పుడూ ప్రజా సేవలోనే ఉంటారని అన్నారు.ఇంకొసారి అలా మాట్లాడితే బీసీ సమాజం బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు గూడూరు భాస్కర్ ఉన్నారు

# పాత్రికేయులు సమాజం లోని నైతిక విలువలు పెంచేందుకు కృషి చేయాలి.

- అమీర్పేట్ కార్పొరేటర్ కేతినేని సరళ



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**
హైదరాబాద్ అమీర్పేట్. పాత్రికేయుల ఆత్మీయ సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమీర్పేట్ కార్పొరేటర్ కేతినేని సరళ మాట్లాడుతూ సమాజంలోని నైతికవిలువలు , ప్రకృతి పర్యావరణ పట్ల అవగాహన లేని సమాజాన్ని నేడు చూస్తున్నామని ఇలాంటి సమాజము రాబోయే తరాల్లో నైరస్యాన్ని ,అసమర్థతను పెంచి పోషిస్తాయని వారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ (AI)నేటి సమాజంలో ఆలోచించే సరేలే మార్చేసిందని పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఏ అధ్యయనం లేకుండా ప్రతి అవసరాన్ని మేధస్సుతో కాకుండా ఇంటర్నెట్ అనుసంధాన జీవితానికి అలవాటు పడ్డారని ఇవి సమాజంలోని నైతిక విలువలను దెబ్బతీసేలా ఉన్నాయని సరళ గారు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు ఇలాంటి సమ సమాజ నిర్మానానికి దోహదపడాలని, అలాగే (AI ) ద్వారా విశృతమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్ధి కొరకు వినతి...



**మేడిపల్లి అక్టోబర్ 25 వెలుతురు:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ ఏ శైలజని మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసారు.

# బస్తీలో మంచినీరు సమస్య ను వెంటనే పరిష్కరించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**
శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని చంద్ర నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ పర్యటించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు బస్తీలో మంచినీరు రావట్లే లేదని తెలిసి జలమండలి అధికారి సుబ్బయ్య ను పిలిచి సోమవారం వరకు సమస్యను పరిష్కరించకపోతే జలమండలి కార్యాలయం ముందు బస్ శ్రీనివాసులు ధర్నా చేస్తారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్ర నగర్ అధ్యక్షుడు పవన్, కాంగ్రెస్ నాయకులు అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి కరోనా లాంటి ప్రమాదకరం

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పందుల వెంకట్ గౌడ్



**గుర్రంగూడ వెలుతురు అక్టోబర్ 25:**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గుర్రంగూడ లోని ఏఐసీసీ, టీపీసీసీ, మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్, పందుల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది, ఉన్న ఓట్లని తీసేసి లేని ఓట్లని చేర్చే విధంగా వివిధ రాష్ట్రాల నుంచి జనాలని తీసుకొచ్చి ఎక్కడైతే ఎన్నికలు ఉంటాయో అక్కడ దొంగ ఓట్లను చేర్చుతున్నారు అని ఎద్దేవా చేశారు. కావున ఎన్నికల సంఘం మొత్తం బిజెపి కనుసన్నల్లో పనిచేస్తోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భావించినప్పటికీ నాలుగు నెలల్లోనే ఒక కోటి దొంగ ఓట్లను చేర్చిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందని అని డిసిసి వైస్ ప్రెసిడెంట్ వెంకట్ గౌడ్ విమర్శించడం జరిగింది. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనం జరిగిందని లేకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదని రాహుల్ గాంధీ గారు ప్రధాన మంత్రి అయ్యే వారిని అనడం జరిగింది. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా ప్రజలందరూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమంలో భాగం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం గూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం లింగారెడ్డి, గుర్రంగూడ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పందుల శివ గౌడ్, గుర్రం గూడా మహిళా అధ్యక్షురాలు ఐలమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రమేష్ నాయక్, మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిటీ కొత్త రాష్ట్ర కమిటీ గా అధికారికంగా ప్రకటించింది అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి



**బషీర్ బాగ్ వెలుతురు 25 అక్టోబర్:**
భారతీయ జనతా మజ్దూర్ సెల్ (BJMC) తెలంగాణ రాష్ట్ర మహిళా కమిటీ కొత్త రాష్ట్ర నాయకత్వాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు బాగ్య లక్ష్మి నేతృత్వం వహించారు.కాచిగూడలోని BJMC రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కొత్త రాష్ట్ర మహిళా కమిటీ సభ్యుల నియామక పత్రాలు వారికి అందజేశారు. ఈ కమిటీ మహిళా కార్మికుల హక్కులు, భద్రత, మరియు సామాజిక, ఆర్థిక సాధికారత కోసం పనిచేస్తుంది మహిళా కార్మికుల హక్కుల రక్షణ మరియు భద్రత స్వయం ఉపాధి, వృత్త శిక్షణ మరియు మహిళా సాధికారత కోసం కార్యక్రమాలు.రాష్ట్రవ్యాప్తంగామహిళా సభ్యులను సంఘటితం చేసి సమస్యలను పరిష్కరించడం.జరుగుతుది ఈ కార్యక్రమంలో BJMC రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా నేతలు మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా కమిటీ భవిష్యత్తులో మహిళల హక్కులు, సామాజిక బాధ్యతలలో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలకంగా ఉంటుందని బాగ్య లక్ష్మి తెలిపారు.BJMC తెలంగాణ రాష్ట్ర మహిళా కమిటీ కొత్త రాష్ట్ర నాయకత్వంతో మహిళా శక్తిని ప్రోత్సహించి ప్రతి మహిళా కార్మికుడికి హక్కులు, భద్రత మరియు సాధికారత కల్పించడానికి కృషి చేస్తుందని ప్రకటించింది.

# చందర్ ఘాట్ లో మోస్ట్ వాంటెడ్ దుండగుడిపై పోలీసుల కాల్పులు

- దుండగుడు పాత బస్తీకి చెందిన మొహమ్మద్ ఉమర్ అన్సారీ పై 20కి పైగా కేసులు, రెండు పిడియాక్ట్ లు ఉన్నాయి
- గన్మెన్ పై కత్తితో దాడిచేయడం తో కాల్పులు జరిపిన డిసిపి చైతన్య
- రౌడీలు,స్నాచర్స్ పై ఉక్కుపాదం మోపుతాం
- ఆత్మరక్షణలో భాగంగా డీసీపీ కాల్పులు జరిపారు
- డిసిపి,గన్మెన్ కు స్వల్ప గాయాలు.
- హైద్రాబాద్ నగర సిపి సజ్జనార్



**బషీర్బాగ్ వెలుతురు 25 అక్టోబర్ :**
సుల్తాన్ బజార్ పోలీసు స్టేషన్ పరిధిలో విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్ద మోస్ట్ వాంటెడ్ దుండగుడిపై కాల్పుల ఘటన నగర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తిచ్చింది.ఘటనకు సంబంధించి స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాత బస్తీకి చెందిన మొహమ్మద్ ఉమర్ అన్సారీ (45),వృత్తి రీత్యా దారి దోపిడీ,చైన్ స్నాచింగ్,సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతూ నగరంలోని పలు పోలీసుస్టేషన్ లలో అన్సారీ పై 20కి పైగా కేసులు నమోదు కావడంతో పాటు రెండు సార్లు పిడియాక్ట్,జైల్ జీవితం అనుభవించి విడుదలైన తరువాత అన్సారీ మరల తిరిగి చోరీలకు పాల్పడుతున్నాడని విశ్వనీయ సమాచారం తెలియడం తో పాటు అన్సారీ,అతని స్నేహితుడు చాదర్ఘాట్ లోని విక్టోరియా ప్లే గ్రౌండ్ వెనుకాల బస్తీలో ఉన్నట్లు సౌత్ జోన్ డిసిపి చైతన్యకు సమాచారం అందడం తో ఉటఉటటీన అతను ఉన్న ప్రదేశానికి వెళ్లడం తో పోలీసులు రకడను గమనించిన అన్సారీ,అతని స్నేహితుడు ఒక్కసారి అప్రమత్తం కావడంతో నిందితులను పట్టుకునేందుకు డిసిపి అతని గన్మెన్లు వెంటబడ్డారు.దీనితో పోలీసులనుండి తప్పించుకుని, పారిపోయే క్రమంలో తన వద్ద ఉన్న కత్తితో పట్టుకనేందుకు వచ్చిన గన్మెన్ పై దాడి చేయడానికి ప్రయత్నించాడు.వెంటనే అప్రమత్తమైన డిసిపి చైతన్య మరో గన్మెన్ వద్ద ఉన్న రివాల్వర్ తో పారిపోతున్న అన్సారిపై రెండు రౌండ్లు కాల్పులు జరపడంతో తీవ్ర గాయాలైన నిందితుడు అన్సారీని సమీప ప్రెయివేట్ ఆసుపత్రి కి తరలించారు.విషయం తెలుసుకున్న నగర సిపి ఉన్నధికారులతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం నగర సిపి సజ్జనార్ మాట్లాడుతూ.. ఈరోజు సాయంత్రం 5 గంటలకు చందర్ ఘాట్ విక్టోరియా ప్లేగ్రౌండ్ వద్ద ఘటన జరిగింది.రౌడీ షీటర్ మొబైల్స్ స్నాచర్స్ ఇద్దరూ స్నాచింగ్ చేస్తుండగా డీసీపీ చైతన్య పట్టుకునే ప్రయత్నం చేశారు.రౌడీ షీటర్ మమ్మద్ ఉమర్ అన్సారిపై 20కి పైగా కేసులు,రెండు పిడి యాక్ట్ లు నమోదు అయ్యాయి.రెండు సంవత్సరాలు జైల్లో ఉన్నాడు.దొంగను చేజ్ చేస్తూ పట్టుకునేందుకు డీసీపీ తన గన్ మెన్ వచ్చారు.దొంగ కత్తి తో గన్ మెన్ పై దాడి చేయడంతో వెంటనే డీసీపీ చైతన్య రెండు రౌండ్లు దొంగ పై కాల్పులు జరిపారని తెలిపారు.దొంగకు చేతి పై ,కడుపు లో గాయాలయ్యాయి, వెంటనే దొంగను ఆసుపత్రికి తరలించాము.పరారీ లో ఉన్న మరో దొంగ కోసం గాలిస్తున్నాం అని అన్నారు.రౌడీలు స్నాచర్స్ పై ఉక్కుపాదం మోపుతాం అని తెలిపారు.డీసీపీ స్వల్ప అస్వస్థత కు గురయ్యారు. గాయలైన కానిస్టేబుల్ లు ఇద్దరూ ఆసుపత్రి లో క్షేమంగా ఉన్నారని తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తాం అని,మహమ్మద్ ఉమర్ అన్సారీ కేసులు, నేరాలు,అతనికి సహకరిస్తున్న వారిని త్వరలో గుర్తిస్తాం అని సజ్జనార్ పేర్కొన్నారు.

# 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

- గ్రేడ్ వన్ సూపర్వైజర్లకు నియామక పత్రాల అందచేత
- వెల్లడించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,అక్టోబర్25( వెలుతురు):**
త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 'అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రెటరీ వరకు ఈరోజు కొలువులు ఉన్నాయంటే అదంతా ఇందిరాగాంధీ చలువే. అందుకే ప్రతి ఒక్క మహిళ ఇందిరా గాంధీకి రుణపడి ఉండాలి. మన రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తున్నాం. పౌష్టికాహారానికే అంగన్వాడీ కేంద్రాలను పరిమితం చేయకుండా.. ప్రాథమిక విద్యను సైతం చిన్నారులకు అందజేస్తున్నాం. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి.



అంగన్వాడీ చిన్నారులకు 57 రకాల ఆట వస్తువులు, యూనిఫామ్‌లు ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. అందుకే ప్రతి ఒక్క సూపర్వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలి' అని సూచించారు మంత్రి సీతక్క. 'ఒక్కో సూపర్వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే. నియామక పత్రాలు అందుకొని ఈరోజు నుంచి మీరు మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్వైజర్లుగా పనిచేస్తున్నారు. మీ ఉద్యోగ బాధ్యతల్లో ఇది ప్రాథమిక దశ... ఎలాంటి తప్పటడుగులు వేయొద్దు. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్వైజర్లు కీలక పాత్ర పోషించాలి. మెరుగైన, బలమైన తెలంగాణ నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి. అంగన్వాడీ చిన్నారులపై కేవలం సానుభూతి ఉంటే సరిపోదు. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

26 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 147 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## ఆదిలాబాద్ పట్టణానికి మహర్దశ

వివిధ అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులు

ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడి



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:** ఆదిలాబాద్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాజాగా 15 కోట్ల నిధులను

## చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు

బీహార్ ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ



## 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం అవ్వండి...

- పెట్టుబడులతో రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోండి
- 'ఇండియన్' సీఈవోలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు
- ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రత్యేక భేటీ





**ఆస్ట్రేలియా వెలుతురు అక్టోబర్ 25:** 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియాలోని పలు కంపెనీల 'ఇండియన్' సీఈవోలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోవాలని కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా శనివారం సిడ్నీలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా – ఇండియా రిలేషన్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ కాంక్లేవ్ లో వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో "తెలంగాణ" ముందు వరుసలో ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన పాలన, సమర్థవంతమైన నాయకత్వం కారణంగా రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన

## నిరుద్యోగుల పదేళ్ల నిరీక్షణకు ముగింపు పలికాం

- ఏడాదిన్నర కాలంలోనే 80 వేల కొలువులు ఇచ్చాం
- మాది ఉద్యోగ నామ ప్రభుత్వం
- రాజేంద్రనగర్‌లో డిపిఓ, ఎంపీడీవో శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంత్రి సీతక్క
- చిట్టచివరి మనిషి సంక్షేమమే లక్ష్యంగా ఎంపీడీవోలు పనిచేయాలి
- దిశా నిర్దేశం చేసిన మంత్రి సీతక్క

### పదవులు పోయిన రాజకీయ నిరుద్యోగులే నిరుద్యోగ బాకీ కార్డుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు

**రాజేంద్రనగర్ వెలుతురు అక్టోబర్ 25:** రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (TGIRD) ఆడిటోరియంలో డిపిఓ, ఎంపీడీవో శిక్షణ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన, TGIRD సీఈఓ నిఖిల పాల్గొన్నారు. గ్రూప్ వన్ పరీక్ష ద్వారా ఎంపికై రెండు వారాలపాటు శిక్షణ పూర్తి చేసుకున్న డిపిఓ, ఎంపీడీవో లకు మంత్రి సీతక్క ప్రశంసా



## వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు

27న యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు

ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు





## చేనేత కళా వైభవానికి వేదికగా గా నిలిచిన హైదరాబాద్ శారీ ఫెస్టివల్.

- మంత్రి తుమ్మల చేతుల మీదుగా హైదరాబాద్ శారీ ఫెస్టివల్' ప్రారంభం
- ఆకట్టుకుంటున్న సంప్రదాయ చీరల కలెక్షన్.
- ప్రదర్శన ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 25, 2025:** భారతీయ చేనేత కళా వైభవానికి హైదరాబాద్ మరోసారి వేదిక అయింది. రంగు రంగుల చేనేత

## ఇటీవల బిఆర్ఎస్ నేతల ఫ్రస్టేషన్ మాటలు వింటుంటే జాలేస్తుంది

- అద్దం లాంటి రోడ్లు వేస్తామంటే బిఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయి
- కవిత వేరే కుంపటి పెట్టుకుంది..హరీష్ రావు కొత్త పార్టీ కోసం చూస్తున్నాడు
- బిఆర్ఎస్ నేతలు అయోమయంలో పడి.. ఆగం ఆగం అవుతున్నారు
- మీరు ఎంత అరిచి గీ పెట్టినా.. దేశానికి రోల్ మోడల్ రోడ్లు నిర్మించి తీరుతాం
- పసలేని ఆరోపణలతో పదే పదే అబద్ధాలు చెప్పి అవి నిజం అవుతాయనుకోవడం మీ భ్రమ
- చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు తెలంగాణ ప్రజలు మీ అహంకారాన్ని ఇంకా గమనిస్తున్నారు..
- ప్రశాంత్ రెడ్డి ఆరోపణలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:** హ్యామ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే రోడ్లలో 8వేల కోట్ల స్కాం జరుగుతుందని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రశాంత్ రెడ్డి ఆరోపణలపై మంత్రి తన దైన శైలిలో సమాధానమిచ్చారు... ఇటీవల బిఆర్ఎస్ నేతల ఫ్రస్టేషన్ మాటలు వింటుంటే జాలేస్తుందన్నారు. గతంలో రోడ్లు వేయాలంటే మనసు



రాలేదు.ఇప్పుడు అద్దం లాంటి రోడ్లు వేస్తామంటే బిఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయనీ అన్నారు. పచ్చకామెర్లోడికి లోకమంతా..పచ్చగానే కనిపిస్తుందన్నట్లు.. అన్నిట్లోస్కాం లు చేసిన మీకు ఏది చూసిన స్కామే కన్పిస్తుందనీ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం స్కాం, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం స్కాం, ధరణి స్కాం, గొర్రెల స్కాం ఇలా చెప్పుకుంటూ పోతే పదేళ్ల కాలంలో మీరు చేసిన స్కాంలకు అంతే లేదని మండిపడ్డారు. కవిత వేరే కుంపటి పెట్టుకుంది..ఇవాళ్టి నుండి జనాల్లోకి అంటూ వెళ్తున్నది..మరోవైపు హరీష్ రావు కొత్త పార్టీ కోసం చూస్తున్నట్లు తెలుస్తోంది అని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజు రోజుకు

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,అక్టోబరు25 ( వెలుతురు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్

## కన్నుల పండుగలా.. కార్తీక దీపోత్సవం

ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి

ఎండోమెంటు అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం

రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్


**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:** కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని.. రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం 22.10.2025 నుండి 19.11.2025 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు



శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... కార్తీక మాసం

## ఈ దశాబ్దం మోదీదే

- సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు
- ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాల అమలు
- జాతీయవార్తా సంస్థ ఇంటర్వ్యూలో చంద్రబాబు



**అమరావతి,అక్టోబర్25( వెలుతురు):** ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి

## తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

- కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
- అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు
- నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత



## సాయుధ పోరాటం విరమణ పార్టీ నిర్ణయం

పార్టీకి నష్టం జరగొద్దనే చర్చించాకే లొంగుబాటు

లొంగిన మావోయిస్ట్ ఆశన్న వీడియో విడుదల



**హైదరాబాద్, అక్టోబర్25(వెలుతురు):** కేంద్ర బలగాల నిర్బంధం మధ్య మావోయిస్టు పార్టీకి నష్టం జరగొద్దనే



## దూసుకుని వస్తోన్న మొంథా' తుపాన్

- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం
- ప్రాణ,ఆస్తినష్టం జరక్కుండా చర్యలు
- అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్న పవన్ కళ్యాణ్

# సంపాదకీయం.. బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం !




బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది.

మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్ధంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్టాల్లో్ ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్‌ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది.మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

## కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

- ఆర్‌టిఏ అధికారుల విస్తృత దాడులు

- ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు



**హైదరాబాద్,అక్టోబర్25( వెలుతురు):**

కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు. తెలంగాణలో వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగింది.

## ఎపి ప్రగతిలో కొత్త బాగస్వామ్యం

- ఆస్ట్రేలియా పర్యటనపై లోకేశ్



**హైదరాబాద్,అక్టోబర్25( వెలుతురు):**

ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.

## మెరుపుల వెనుక మృత్యువు..
## ప్రయాణికుల ప్రాణాలతో ఆటలాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్....!

“మన కాలంలో ప్రయాణం జీవనావసరంగా మారింది. సాంకేతిక ప్రగతి, ఆర్థిక అవకాశాలు, ఉద్యోగాల కోసం వలసలు - ఇవన్నీ రవాణా వ్యవస్థను మరింత వేగవంతం చేశాయి. కానీ, ఈ వేగం వెనుక ఒక భయానక సత్యం దాగి ఉంది. మెరుపులా వెలుగుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, ఆకర్షణీయమైన లైటింగ్, సౌకర్యవంతమైన సీట్లు, ఎయిర్ కండిషన్ వాతావరణం, ఆన్‌లైన్ బుకింగ్ సౌలభ్యం - ఇవన్నీ ప్రయాణికులకు భద్రతను కాదు, కేవలం “మాయా మృగజాలం”నై మారాయి. ఈ మెరుపుల వెనుక దాగి ఉన్నది మృత్యువు.”



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.


ప్రైవేట్ ట్రావెల్స్ రంగం రోజురోజుకీ విస్తరిస్తోంది. ప్రభుత్వ RTC సర్వీసులు తగ్గిపోతుండటంతో ప్రజలు ఎక్కువగా ప్రైవేట్ బస్సులపై ఆధారపడుతున్నారు. కానీ లాభదాహం కోసం కొందరు ట్రావెల్ యజమానులు నిబంధనలను తుంచేస్తున్నారు. డ్రైవర్లు నిరంతరం 10-12 గంటలపాటు నడపడం, మెకానికల్ టెస్టులు చేయకపోవడం, రాత్రివేళల్లో అధిక వేగంతో ప్రయాణాలు చేయించడం ద- ఇవన్నీ రోడ్డు ప్రమాదాలకు మూలకారణాలు.ఒక బస్సు టికెట్ రూ.2200-4500 ఉంటే, రోజుకు రెండు ట్రిప్‌లు చేస్తే లాభం లక్షల్లో ఉంటుంది. కానీ ఆ లాభం వెనుక ఎన్ని ప్రాణాలు ధ్వంసమవుతున్నాయో ఎవరికీ పట్టడం లేదు. “సమయానికి చేరుకోవాలి” అనే ఒత్తిడిలో డ్రైవర్లు నిద్రలేక, మత్తులో, మానసిక ఒత్తిడితో బస్సులు నడుపుతున్నారు. ఫలితంగా ప్రతి నెలా ఎక్కడో ఒకచోట ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు దారుణంగా ప్రమాదాలకు గురవుతుంటాయి.

చాలా ప్రైవేట్ బస్సులు రిజిస్ట్రేషన్ సమయంలో చూపించిన మోడల్‌కి భిన్నంగా మార్పులు చేస్తుంటాయి. కంచు కిటికీలు, అదనపు సీట్లు, ఇంధన ట్యాంకులు వెనుక భాగంలో అమర్చడం వంటి మార్పులు వాహన భద్రతా ప్రమాణాలను తుంచేస్తున్నాయి. రాత్రిపూట కంటికి మంటలయ్యే LED లైట్లు, ఫ్యాన్సీ లైట్‌లతో డ్రైవర్ దృష్టి మరలిపోవడం సర్వసాధారణం. అంతేకాకుండా, బస్సులు క్రమంగా సర్వీస్ చేయకపోవడం, టైర్లు పాడవడం, బ్రేక్ సిస్టమ్‌లో లోపాలు ఉండడం - ఇవన్నీ ప్రయాణికుల ప్రాణాలను ముప్పుకు గురి చేస్తున్నాయి.గత కొంతకాలంగా హైదరాబాద్-బెంగళూరు, విజయవాడ-హైదరాబాద్, విశాఖపట్నం-హైదరాబాదు హైవేలపై ఎన్నో దారుణాలు చోటుచేసుకున్నాయి. వేగం, నిద్రాహార పరిస్థితి, మొబైల్ వాడకం - ఇవి డ్రైవర్‌ల ప్రాణాలకే కాదు, వందలాది ప్రయాణికుల ప్రాణాలకూ ముప్పు తెచ్చాయి. చాలా ప్రమాదాల్లో బస్సులు అగ్నికి ఆహుతి అయ్యాయి. బయటకు రాలేక చనిపోయినవారి దృశ్యాలు మనసు తట్టుకోవడం కష్టం.ఒకసారి “సేఫ్టీ కిట్”, “ఎమర్జెన్సీ డోర్”, “ఫైర్ ఎక్స్టింగ్విషర్” ఉందా అని ప్రయాణికులు చూసే పరిస్థితి ఉందా? లేదు. ఎందుకంటే మనం “విలాసవంతమైన బస్సు” అంటే “భద్రత” అని నమ్మేస్తున్నాం. కానీ అది ఒక భ్రమ మాత్రమే.

భారత రవాణా చట్టం (Motor Vehicles Act, 1988) ప్రకారం ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, అనుమతిపత్రం కలిగి ఉండాలి. డ్రైవర్‌కి లైసెన్స్, మెడికల్ క్లియరెన్స్ తప్పనిసరి. కానీ చాలా ప్రైవేట్ బస్సులు “పర్మిట్” లేకుండా, “రూట్ మార్చి” ప్రయాణాలు చేస్తున్నాయి. చెక్‌పోస్టుల వద్ద లంచాలు పెట్టి తప్పించుకుంటున్నాయి.రాత్రివేళల్లో ఎక్కువగా నిఘా లేకపోవడం వల్ల వీరు వేగ పరిమితులు కూడా అతిక్రమిస్తున్నారు. ఎక్కడో ఒకచోట ఆపి మరికొన్ని ప్రయాణికులను ఎక్కించుకోవడం, “క్లియర్ టికెట్” లేకుండా ప్రయాణాలు చేయించడం జరుగుతోంది. ఇది చట్టపరంగా నేరం అయినా, రవాణాశాఖ అధికారులు దీనిపై కళ్ళు మూసుకుంటున్నారు.

ప్రభుత్వ RTC సంస్థలు నష్టాల్లోకి వెళ్లడం, బస్సుల సంఖ్య తగ్గడం, సర్వీసులు రద్దు కావడం వల్ల ప్రజలు బలవంతంగా ప్రైవేట్ ట్రావెల్స్ వైపు మొగ్గుతున్నారు. కానీ ప్రభుత్వం ఈ పరిస్థితిని సమర్థంగా వాడుకోలేకపోతోంది. ప్రతిగా ప్రైవేట్ యజమానులు ధరలు పెంచి, సీజన్ టైమ్‌లో సాధారణ టికెట్ రేటు కంటే మూడు రెట్లు వసూలు చేస్తున్నారు. ప్రజల నిస్సహాయతను డబ్బుగా మార్చుతున్నారు.ఈ రంగంలో పనిచేసే డ్రైవర్లకు సరైన విశ్రాంతి, జీతాలు, భద్రతా నిబంధనలు లేవు. చాలా మంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్నారు. ఒక ట్రిప్ పూర్తి చేయకముందే మరొక ట్రిప్‌కు వెళ్ళాల్సి రావడం, నిద్ర లేకుండా గంటలతరబడి బస్సు నడపడం సాధారణమైపోయింది. ఫలితంగా మానసిక ఒత్తిడి, మత్తు మందులు, నిద్రలేమి వల్ల డ్రైవింగ్ తప్పిదాలు పెరుగుతున్నాయి.ఒకప్పుడు ప్రయాణం అంటే మనిషి భద్రత ప్రధాన లక్ష్యం. కానీ ఇప్పుడు ప్రయాణం “ఫాస్ట్‌గా చేరాలి” అనే పోటీగా మారింది. కంపెనీలు “సేఫ్ జర్నీ” అనే మాటను ప్రచారంలో వాడుతున్నా, ఆ పదం కేవలం ప్రకటనపరంగా మాత్రమే ఉంది. ప్రయాణికుడు వస్తువు కాదుబీ ప్రాణమున్న మనిషి. కానీ ఈ వ్యాపారం మానవ విలువలకంటే డబ్బుకే ప్రాధాన్యం ఇస్తోంది.



ప్రభుత్వం: రోడ్డు రవాణా శాఖ ప్రతి ప్రైవేట్ బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.

పోలీసులు: వేగం, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ట్రావెల్స్ యజమానులు: డ్రైవర్‌లకు విశ్రాంతి సమయం, వేతనం, భద్రతా శిక్షణ ఇవ్వాలి.

ప్రయాణికులు: మన భద్రత మన చేతుల్లో ఉందని గుర్తించి, బుకింగ్‌కి ముందు బస్సు లైసెన్స్, రేటింగ్స్, రివ్యూలు చెక్ చేయాలి.సమాజం మొత్తం “ఫాస్ట్ లైఫ్” వైపు పరుగెడుతోంది. వేగం అంటే కేవలం సమయాన్ని కాదు, ప్రమాదాన్ని కూడా తెస్తుంది. రాత్రివేళల్లో వేగాన్ని పెంచి రేసులా బస్సులు నడిపే డ్రైవర్లపై కంపెనీలు గర్వపడడం సిగ్గుచేటు. “10 గంటల్లో హైదరాబాద్ నుండి చెన్నై” అనే ప్రచారాలు ప్రయాణికుల మస్తిష్కంలో “వేగమే గెలుపు” అనే భావనను నాటుతున్నాయి. కానీ ఆ గెలుపు, ఎప్పుడు “మరణ వార్త”గా మారుతుందో ఎవరూ ఊహించలేరు.ప్రైవేట్ బస్సు ప్రమాదం జరిగితే రెండు రోజులు మీడియా హడావుడి చేస్తుంది. తరువాత మర్చిపోతుంది. కానీ బాధిత కుటుంబాలు జీవితాంతం ఆ క్షణాలను మర్చిపోలేవు. ఒక కుటుంబం ప్రధాన ఆర్థిక ఆధారం చనిపోతే, వారు ఎదుర్కొనే కష్టాలు అణచివేయలేనివి. ప్రభుత్వం వారికి చెల్లించే పరిహారం ఎంతైనా ఆ ప్రాణానికి ప్రతిఫలం కాదు.ప్రతి ప్రమాదం తర్వాత మనం బాధపడతాం, కానీ మార్పు కోసం ప్రయత్నించం. ఈ వ్యాపారంలో పారదర్శకత ఉండాలి. ప్రతి బస్సు వివరాలు (డ్రైవర్ పేరు, లైసెన్స్ నంబర్, బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ స్టేటస్) ప్రయాణికుడికి అందుబాటులో ఉండాలి. GPS ట్రాకింగ్, వేగ నియంత్రణ పరికరాలు తప్పనిసరి చేయాలి.అలాగే, ఒక ప్రైవేట్ బస్సు నియంత్రణ బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి ట్రావెల్స్ కంపెనీపై పర్యవేక్షణ ఉండాలి. డ్రైవర్‌లకు మానసిక ఆరోగ్య పరీక్షలు, విశ్రాంతి నిబంధనలు చట్టబద్ధం చేయాలి.ప్రైవేట్ ట్రావెల్స్ రంగం దేశానికి అవసరమే అయినా, అది మానవ జీవితాలకంటే మిన్న కాదు. ప్రతి ప్రమాదం తర్వాత “బ్రేక్ ఫెయిల్ అయింది” అని చెప్పడం సరిపోదు. నిజానికి “సిస్టమ్ ఫెయిల్” అయింది.భద్రత అనే మాట కేవలం బస్సు సీట్లో రాసిన పదం కాకుండా, ప్రతి ప్రయాణికుడి హక్కుగా మారాలి. డ్రైవర్‌కు, యజమానికి, అధికారికి - అందరికీ ఇది బాధ్యతగా ఉండాలి.మెరుపుల వెనుక మెరుపులు కాదు, మృత్యువులు దాగి ఉన్నాయి. అందమైన లైటింగ్, ఎయిర్ కండిషన్, మ్యూజిక్ సిస్టమ్‌లు మనకు సౌకర్యం ఇస్తాయేమో కానీ భద్రత ఇవ్వవు. ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు “ప్రాణాలు కాపాడటమే పెద్ద లాభం” అని గుర్తించాలి. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి.

# ఈ దశాబ్దం మోదీదే

వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ (ఖఓ ఓనీటతి)దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్‌ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఎ÷–లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## సాయుధ పోరాటం విరమణ పార్టీ నిర్ణయం

ఉద్దేశంతోనే సాయుధ పోరాటాన్ని విరమించాలని కేంద్ర కమిటీలో సమష్టి నిర్ణయం తీసుకున్నామని మాజీ మావోయిస్టు నేత ఆశన్న తెలిపారు. కేంద్ర బలగాల దాడుల నేపథ్యంలో సాయుధ పోరాట విరమణ జరపాలని మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బీఆర్ దాదా నాయకత్వంలోనే కింది స్థాయి నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాతనే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. తాము ఏకపక్షంగా లొంగిపోయి తుపాకులు అప్పజెప్పామని వస్తున్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని ఆశన్న అన్నారు. దేశవ్యాప్తంగా సాయుధ పోరాటాన్ని విరమించాలని నిర్ణయించినప్పటికీ... సమాచారలోపం కారణంగానే కొంతమంది సీసీ, జడ్సీ సభ్యులు ఈ నిర్ణయాన్ని తప్పుగా భావిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఆశన్న, మరో 200 మందికి పైగా మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల వేణుగోపాల్ లొంగిపాయారు. ఇద్దరినీ తప్పుపడుతూ విప్లవ ద్రోహులుగా పేర్కొంటూ అభయ్ పేరుతో ఇటీవల ఓ లేఖ విడుదలైంది. ఈ లేఖలోని పలు అంశాలను ఖండిస్తూ ఆశన్న వీడియో విడుదల చేశారు.

## 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం అవ్వండి...

గమ్యస్థానంగా మారిందన్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి అనుకూలించే అంశాలు, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రగతిశీల విధానాలు, ఎకో సిస్టం, సింగిల్ విండో అనుమతుల వ్యవస్థ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా 'ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్' ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చొరవను వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఈవీల తయారీ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా %-% ఇండియా రిలేషన్స్' ఛైర్ పర్సన్ స్వాతి దవే, 'ఆస్ట్రేలియా %-% ఇండియా' బిజినెస్ కౌన్సిల్ నేషనల్ అసోసియేట్ ఛైర్మన్ ఇర్ఫాన్ మాలిక్, ఈటీపీఎల్ డైరెక్టర్ సౌరవ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పట్టణానికి మహర్దశ

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడించారు. పట్టణంలో వివిధ 52 అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని మే 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపమని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో 52 పనులకు గాను రూ. 15 కోట్లు మంజూరు చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, మురికికాలువలు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు గాంధీ పార్క్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిధులను మున్సిపాలిటీ లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు

# చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు



**పాట్నా,అక్టోబర్25( వెలుతురు):** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించ నివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఇదిలావుంటే కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రిలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

## దూసుకుని వస్తోన్న మొంథా' తుపాన్

**అమరావతి,అక్టోబర్25( వెలుతురు):**

'మొంథా' తుపాను వస్తోందని.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదని స్పష్టం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో అధికారులు తక్షణం సన్నద్ధ మవ్వాలని సూచించారు సీఎం చంద్రబాబు. అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇవాళ(శనివారం) జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు 'మొంథా' తుపానుపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొంథా తుపానుపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. శనివారం టెలి, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్. తుపాను కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు ఎప్పటికప్పుడూ సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో కాకినాడ వెళ్లి దగ్గరుండి సమీక్షిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో కాకినాడ వెళ్లవద్దని పవన్‌ను కోరారు అధికారులు. ఈ క్రమంలో తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపైనా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అంచనాల దృష్ట్యా.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. తీర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను సహాయ కేంద్రాల్లో ఆహారం, ఔషధాలు, పాలు సమకూర్చుకోవాలని, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, రైతులు, ప్రజలకి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

**నిజామాబాద్,అక్టోబర్25( వెలుతురు):**

గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷రిళిదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు.

ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.

# ఇటీవల బిఆర్ఎస్ నేతల ప్రెస్టేషన్ మాటలు వింటుంటే జాలేస్తుంది

పెరుగుతుండడం..ఆ పార్టీ నేతలు చెట్టుకొకరు,పుట్టకొక్కరు అవడం చూసి చోటా..మోటా బిఆర్ఎస్ నేతలు అయోమయంలో పడి.. ఆగం ఆగం అవుతున్నారనీ విమర్శించారు. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆరోపణలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు.. "మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడే..కానీ ఇవాళ ఆయన మాట్లాడిన మాటలు చూస్తుంటే ఇంత అజ్ఞానా..? అని విచారం వ్యక్తం చేస్తున్న" అని అన్నారు. CRIF రోడ్లకు.. హ్యామ్ రోడ్ల విధానికి చాలా తేడా ఉంటుంది..R&B శాఖ మంత్రిగా పనిచేసిన ఆయనకు ఇది తెలియకపోవడం బాధాకరమన్నారు. CRIF లో కి.మీ1.75 కోట్లు అవుతుందన్నది సింపుల్ వైడెనింగ్ కోసం మాత్రమే,అదే హ్యామ్ మోడల్ లో చేస్తున్నది డబుల్ లేన్ బలోపేతం అది కూడా NHAI నార్మ్స్ ప్రకారం చేస్తున్నాం. కి.మీ రోడ్డు మెయింటెనెన్స్ కోసం 2కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నారు. ఒక్క కి.మీ రోడ్డు కోసం 6 కోట్లు అవుతుందని అసత్యాలు మాట్లాడాడని, నిజానికి 15 సంవత్సరాల్లో ఒక్క కి.మీ మెయింటెనెన్స్ కోసం ఖర్చు చేసేది కేవలం 20లక్షల లోపే..మొత్తం ఒక్క కి.మీ మీద మొత్తం కాలానికి 2కోట్ల90లక్షలు మాత్రమే అవుతుందని వివరించారు. "కళ్ళద్దాలు పెట్టుకొని కూడా..0.4% ను 4% అని చదివావంటే నీ ఆరోగ్యం పై నాకు ఆందోళన కలుగుతుంది మిత్రమా" అని మంత్రి తన స్టైల్ సెటైర్ వేశారు. మెయింటెనెన్స్ కోసం మొదటి సంవత్సరం ప్రభుత్వం ఏమి ఖర్చు చేయదనీ..రెండో సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు 0.4% మాత్రమే చేస్తుందని,6వ సంవత్సరంలో 0.8%,7వ సంవత్సరంలో రోడ్ రెన్యువల్ కు 2.4%, తర్వాత 8 నుండి 12 సంవత్సరాల వరకు 0.4% శాతం,13 నుండి 0.8%శాతం అని ఇలా మొత్తం 15 సంవత్సరాల్లో మెయింటెనెన్స్ కోసం అయ్యే ఖర్చు కేవలం 20 లక్షల లోపే అని మంత్రి స్పష్టం చేశారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ అని ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు..కానీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన హ్యామ్ మోడల్ నిబంధనల ప్రకారం ఇంట్రెస్ట్ తో కూడిన మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి..నిర్మాణ సమయంలోనే వడ్డీతో సహా సంబంధిత నిర్మాణ సంస్థ బిల్లుల నుండే రికవరీ చేస్తామని మంత్రి తెలిపారు. ఈ హ్యామ్ విధానం తెలంగాణలో కొత్తగా తెచ్చింది కాదు..ఇది వరకే కర్ణాటక రాష్ట్రంలో 20 ఏళ్ల నుండి అమలవుతుంది..అట్లాగే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో గత ఐదేళ్లుగా అమలులో ఉంది అని తెలిపారు. ఈ టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనవచ్చు అని ఇది వరకే నేను పిలుపునిచ్చాను. మీరు ఎగ్గొట్టి పోయిన బకాయిలు మేము చెల్లిస్తున్నాం. చిన్న కాంట్రాక్టర్లకు భరోసాగా నిన్ననే 100 కోట్ల పెండింగ్ బిల్లులు రిలీజ్ చేశాం" అని మంత్రి చెప్పారు.

*అవినీతి ఆరోపణలపై మంత్రి కోమటి రెడ్డి...*

"నేను 6 సార్లు ప్రజల ఆశీర్వాదంతో చట్టసభలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధిని..ఈ సుదీర్ఘ రాజకీయ జీవితంలో చిన్న మచ్చ(ఆరోపణ) కూడా నాపై లేదు.నేను అవినీతిని ప్రోత్సహించే వ్యక్తిని కాదు..అవినీతి జరిగితే చూస్తూ ఊరుకోను. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి,ఆమరణ దీక్షతో ప్రాణ త్యాగానికి సిద్ధ పడ్డోడిని...నా చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రజల మేలు కోసమే పనిచేస్తానని" మంత్రి ఎమోషనల్ అయ్యారు. మీరు ఎంత అరిచి గీ పెట్టినా.. దేశానికి రోల్ మోడల్ రోడ్లు నిర్మించి తీరుతామని తేల్చి చెప్పారు. అద్దం లాంటి రోడ్లు గనుక పూర్తయితే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ 10 సీట్లకే పరిమితం అవుతుందనే భయం మీకు పట్టుకుందనీ, పసలేని ఆరోపణలతో పదే పదే అబద్ధాలు చెప్పి..అవి నిజం అవుతాయనుకోవడం మీ భ్రమ అన్నారు. "చింత చచ్చినా..పులుపు చావలేదన్నట్లు.." తెలంగాణ ప్రజలు మీ అహంకారాన్ని ఇంకా గమనిస్తున్నారు అంటూ బిఆర్ఎస్ కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## చేనేత కళా వైభవానికి వేదికగా గా నిలిచిన హైదరాబాద్ శారీ ఫెస్టివల్.



చీరలతో నగరం కళకళలాడుతుంది. ఈ అద్భుత కళాత్మక ప్రదర్శనకు కేరాఫ్ గా నిలిచిన 'హైదరాబాద్ శారీ ఫెస్టివల్'ను చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ ఫెస్టివల్ ఈనెల 30వ తేదీ వరకు ఆమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం ప్రాంగణంలో జరగనుంది. ఈ ప్రారంభోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్ట్ బోర్డు సభ్యులు జీ భాను ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుక నేషనల్ డిజైన్ సెంటర్, డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండ్‌లూమ్స్), టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్నారు. వారం పాటు జరిగే ఈ ఉత్సవం ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 62 మంది చేనేత కళాకారులు, 13 మంది హ్యాండీక్రాఫ్ట్ కళాకారులు తమ కళాత్మకతను ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవంలో దేశ నలుమూలల నుంచి తెచ్చిన సంప్రదాయ చీరల కలెక్షన్ ఆకట్టుకోనుంది. ఇది దేశంలోని ప్రాంతీయ చేనేత సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఉత్తరప్రదేశ్ నుంచి బెనారస్ చీరలు, ఆంధ్రప్రదేశ్ నుంచి కాటన్ బుట్టా, కలంకారీ చీరలు, ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా చీరలు, గుజరాత్ నుంచి పటోలా చీరలు, బిహార్ నుంచి భగల్పూర్ సిల్క్ చీరలు, తెలంగాణ నుంచి హ్యాండ్‌లూమ్ సిల్క్ చీరలు, ఒడిశా నుంచి ఇకాట్ చీరలు, మధ్యప్రదేశ్ నుంచి చందేరీ చీరలు, మహారాష్ట్ర నుంచి పైథాణీ చీరలు, ఝార?ండ్ నుంచి తుస్సర్ సిల్క్ చీరలు, రాజస్థాన్ నుంచి కోటా డోరియా చీరలు, తెలంగాణ నుంచి పోచంపల్లి ఇక్కత్ కాటన్, సిల్క్ చీరలు ప్రదర్శనలో ఉంటాయి. ప్రతి చీర భారతీయ చేనేత వారసత్వంలోని కళాత్మకత, సంప్రదాయం, సాంస్కృతిక సంపదను ప్రతిబింబించనుంది. హైదరాబాద్ శారీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. ఇది ఒక సాంస్కృతిక పరస్పర మాధ్యమం. సందర్శకులు నేరుగా చేనేత కళాకారులతో మాట్లాడి, వీటి సౌందర్యాన్ని అర్థం చేసుకునే అవకాశం కలదు. సంప్రదాయ డిజైన్‌లు, సూక్ష్మ నేత పద్ధతులు, ప్రాంతీయ ప్రత్యేకతలు తెలుసుకోవచ్చు. చేనేత చీరలను ప్రోత్సహించడం, కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఫ్యాషన్‌పై అవగాహన కల్పించడం ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యం.

వెలుతురు

# మతిభ్రమించి మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ !

### పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు

### మతిభ్రమించి రాజకీయాల్లో తడబడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందు మీ గతాన్ని గుర్తు చేసుకోండి !

### డా. రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**
మీరు గురుకులాల సెక్రటరీగా ఉన్న సమయంలో స్వయంగా స్వేరో ఆర్గనైజేషన్ సభ్యులకే కాంట్రాక్టులు ఇవ్వడం, బహుజన సమాజంలోని ఇతర వర్గాలను పూర్తిగా పక్కనపెట్టడం ప్రజలందరికీ తెలిసిందే. ఇది నిజమైన సామాజిక న్యాయమా లేక స్వార్థ న్యాయమా? మాయావతి వద్దకు వెళ్లి బీఎస్పీ అధ్యక్ష పదవి తీసుకున్నప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనపై మీరు చేసిన విమర్శలు కేసీఆర్ ఒక పాస్పోర్ట్ దొంగ అని మీరన్న మాటలు ఇప్పటికీ యూట్యూబ్‌లో ఉన్నాయి. "కేసీఆర్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు, ఆయన మోసగాడు" అని మీరు చెప్పిన మాటలను తెలంగాణ ప్రజలు మరచిపోలేదు! ఇప్పుడు అదే కేసీఆర్ పాదాల వద్దకు వెళ్లి ఆయనను దేవుడిగా పొగడటం అంటే అది మతిభ్రమ కాదా ప్రవీణ్ కుమార్ ? రెండు సార్లు ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారు, ఓటుతో తిరస్కరించారు, ఇంకా బహుజనుల పేరుతో మోసపూరిత రాజకీయాలు చేయడం ఆపండి. మీరు డబ్బు కోసం పార్టీలు మార్చి, బహుజనుల విశ్వాసాన్ని అమ్ముకున్నారని ప్రజలు బాగా తెలుసుకున్నారు. ముఖ్యంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు! పొన్నం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ఆయన ఒక్క రూపాయి అవినీతి చేయలేదు, ఆయన చేసిన సేవలు తెలంగాణలోని ప్రతి పేదింటి హృదయంలో నిలిచాయి. కాబట్టి ప్రవీణ్ కుమార్ మీ మాటలతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం మానండి. మీ గతం, మీ మోసాలు తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు. మళ్లీ అబద్ధాల పండగ మొదలుపెడితే, ప్రజలే మరోసారి మీకు తగిన సమాధానం ఇస్తారు అని డా. రేఖ బోయలపల్లి అన్నారు.

# కన్నుల పండుగలా.. కార్తీక దీపోత్సవం

హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గార్లచే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో... అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుంగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్?లో నిర్వహించాలన్నారు. తక్కువ టైం ఉన్నందున... అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది హాజరు అయ్యేలా... ఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని... అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహించాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో... కొన్ని సాంప్రదాయాలున్నాయని... వాటి ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి టెంపుల్?లో లైటింగ్? పక్కాగా ఉండాలన్నారు. ప్రవచనాలు చెప్పేటప్పుడు... కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజనమండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్? కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత కంటే ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు. స్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు. దేవుడి ముందు కూర్చొని చదవడం... లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే... తమను సంప్రదించాలని మంత్రి సురేఖ సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తి చేసిన చర్యలకు మంత్రి సురేఖ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పదేళ్ల నిరీక్షణకు ముగింపు పలికాం

పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సీతక్క, "ఇంతకాలం మీరు విద్యార్థులు, నేటి నుంచి ఉన్నతాధికారులు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి గ్రూప్ వన్ బ్యాచ్ మీది, అందుకే తెలంగాణ చరిత్రలో మీకు ప్రత్యేక స్థానం ఉంది" అని అభినందించారు. "పదేళ్ల నిరీక్షణకు ఇప్పుడు ఫలితం దొరికింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మీలాంటి ప్రతిభావంతులకి ఉద్యోగావకాశాలు కల్పించింది. ఏడాదిన్నర కాలంలోనే 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వగలిగాము. మాది ఉద్యోగ నామ ప్రభుత్వం . ప్రజా ప్రభుత్వమే ప్రభుత్వ ఉద్యోగాల ప్రభుత్వం" అని అన్నారు. తమ పదవులు కోల్పోయి నిరుద్యోగులుగా మారిన కొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు నిరుద్యోగ కార్డులు అంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. నిరుద్యోగులను నిండా ముంచిన టిఆర్ఎస్ నాయకులను నిరుద్యోగులు నిలదీయాలన్నారు. గ్రామీణ అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర ఎంతో కీలకమని, మండల స్థాయిలో అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అభివృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత ఎంపీడీవోలదేనని వివరించారు. ప్రతి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "ప్రజలను ముందుగా ప్రేమించగలగాలి, వారి బాధలను అర్థం చేసుకోవాలి. అప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆమె అన్నారు. మండల సమగ్ర స్వరూపం, శాఖల వారీగా పరిస్థితులు ఎంపీడీవోల చేతుల్లో ఉండాలని, ప్రగతి నివేదికలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. ఎంతో కష్టపడి లక్షలాది మందితో పోటీ పడి గ్రూప్ వన్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు అదే పట్టుదలతో ఉద్యోగ విరమణ వరకు ప్రజాసేవలో నిలబెట్టుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మానవసేవే మాధవసేవ అని గుర్తుచేసిన మంత్రి సీతక్క, "మండలాభివృద్ధి ప్రదాతలు ఎంపీడీవోలు. చివరి మనిషికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలంటే మీరు ముందుండాలి. అసలైన అర్హులను గుర్తించి వారికి సహాయం చేయాలి. పేదలకు ప్రభుత్వం చుట్టం, ప్రభుత్వ ఉద్యోగులే చుట్టాలు. అందుకే వారి జీవన ప్రమాణాలను పెంచడం మీ ప్రధాన బాధ్యత" అని సూచించారు. చీకట్లో ఉన్న జీవితాలకి వెలుగులు నింపాలని, నిబద్ధతతో పనిచేస్తే ఎందరో జీవితాలను మార్చవచ్చని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా అధికారులు వ్యవహరించాలంటూ ఆమె పిలుపునిచ్చారు. ఉద్యోగ బాధ్యత నెరవేర్చే క్రమంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని మంత్రి సీతక్క సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, శిక్షణ పొందిన అభ్యర్థులు మంత్రి సీతక్కను ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రభుత్వానికి వారధులుగా ఎంపీడీవోలు నిలవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన మాట్లాడుతూ.. ఫ్లెక్సిబుల్ మైండ్ తో, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని కోరారు. రూల్ ఆఫ్ లా, చట్టాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూ విధులు నిర్వహించాలని సూచించారు.

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,అక్టోబర్25( వెలుతురు):**
తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా పక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరపు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుఫున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా పక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా పక్రియ ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు



27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించ నున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్దతిలో ఎంపిక చేసి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా పక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

## భద్రాచలం ఆలయానికి స్వచ్ఛమైన తేనెను సరఫరా చేసేందుకు బీనిహైవ్స్ కంపెనీ అభ్యర్థనను పరిగణించండి

**- తెలంగాణ ఎండోమెంట్స్ మంత్రి కొండా సురేఖకు కంపెనీ ప్రతినిధి హిమ ప్రియ అభ్యర్థన**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**
కొత్తగూడెంకు చెందిన సహజ తేనె బ్రాండ్ బీనిహైవ్స్ కంపెనీ ప్రతినిధులు తెలంగాణ ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖను భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయానికి స్వచ్ఛమైన, రసాయన రహిత తేనెను సరఫరా చేస్తామని, తమ అభ్యర్థనను పరిశీలించాలని కోరారు. శనివారం రోజున బీనిహైవ్స్ యజమాని ఎనగంధుల హిమ ప్రియ హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎండోమెంట్స్ మంత్రి కొండా సురేఖకు వ్యక్తిగతంగా ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. బీనిహైవ్స్ సరఫరా చేసే తేనెను ఆలయ ఆచారాలు, ప్రసాదం తయారీ మరియు ఇతర పవిత్ర నైవేద్యాలలో మాత్రమే ఉపయోగిస్తారని తెలిపారు. కంపెనీ నాణ్యతా ప్రమాణాలను అనుసరిస్తుంది, చెల్లుబాటు అయ్యే %ఖీూూ×% లైసెన్స్‌ను కలిగి ఉందని హిమ ప్రియ గుర్తు చేశారు. స్థిరమైన స్థానిక తేనెటీగల పెంపకందారుల నుండి నేరుగా తేనెను సేకరిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ తేనెటీగల పెంపకందారులతో స్వయంగా పనిచేయడం ద్వారా స్వచ్ఛమైన తేనే వస్తుందని తెలిపారు. ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖతో భేటీ తర్వాత కంపెనీ ప్రతినిధి హిమ ప్రియ మాట్లాడుతూ, , "రాముడికి సేవ చేయడం, భద్రాచలం ఆలయంలో పవిత్ర నైవేద్యాలకు తోడ్పడటం బీనిహైవ్స్ కు లభించిన దైవిక గౌరవం. ప్రతి బ్యాచ్‌లో అత్యున్నత స్వచ్ఛత మరియు నాణ్యత కలిగిన తేనెను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. మంత్రి కొండా సురేఖ ఈ విజ్ఞప్తిని స్వీకరించారు మరియు ఎండోమెంట్స్ శాఖ అభ్యర్థనను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.



ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్.
**న్యూఢిల్లీ వెలుతురు అక్టోబర్ 25:**

## మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండోమెంటు డైరెక్టర్ హరీష్




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**
తెలంగాణ ఎండోమెంటు డైరెక్టర్ గా హరీష్, ఐఏఎస్, బాధ్యతలు స్వీకరించిన(అడిషనల్ చార్జ్) తర్వాత రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంత్రి సురేఖ, హరీష్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు హరీష్ కృతజ్ఞతలు చెప్పారు.

## నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి**

**- కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి జూపల్లి**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ఐఎ ప్యాలస్ లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, సమిష్టిగా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి ప్రతి బూత్ స్థాయిలో పనిచేయడంతో పాటు ప్రతిపక్షాల నాయకుల ఆరోపణలు, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే వాటిపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. గడపగడపకు తిరుగుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకి వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డా. రాజేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 25**

రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను అక్కడ ఉన్న కాంటాలను జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించినారు. ఎవరైనా కొలతల్లో కాంటాలలో తేడా చూపిస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు. రైతులకు వినియోగదారులకు ఎలాంటి అనుమానం వచ్చిన ఇతర కాంట్రాలపై కొలతలు వేసి మోసం ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపినారు. అదేవిధంగా రామన్నపేట మండలం లో ఉన్న హరిహరపుత్ర రైస్ మిల్లును శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించి అందులో వేయింగ్ కాంటాలను పరిశీలించినారు. ఎంతటి వారు అయినా కొలతల్లో మోసం చేస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన వెంట ఐకెపి అధికారులు సింగిల్ విండో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపుల గ్రామంలో విజయవంతంగా నాలుగో రోజు ఉచిత కంటి శిబిరం



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 25**

మునిపంపుల భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో దేవిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వీరేందర్ రెడ్డి ఎన్ఆర్ఐ సహకారంతో నాల్గవ రోజు విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత కంటి చికిత్స శిబిరం..వందలాదిగా తరలివచ్చి సద్వినియోగం చేసుకుంటున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కొనసాగుతున్న ఆపరేషన్ కంటి పరీక్షలు%ఉ% ఉచిత కంటి అద్దాల పంపిణీ ఆపరేషన్ కి ఎంపికైన వారికి రేపటి నుండి మెడికల్ఆపరేషన్ థియేటర్లో ప్రారంభం. వారికి సహకారంగా తోడ్పాటున అందిస్తున్న గ్రామానికి చెందిన 50 మంది యువ వాలంటీర్స్.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పరిశీలన



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 25**

దుబ్బాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీవో రావుఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి కవిత గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

**- హాజరైన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 25**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకి అవగాహన విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకి ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై యువతలో పోలీసుల చైతన్యం

**భద్రాచలం,అక్టోబరు25 ( వెలుతురు):**

అశ్వారావుపేట పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు చేపట్టారు. 'చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం' అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. సోదాల్లో ద్రువ్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 4 కార్లు, 6 ట్రాక్టర్లు, రెండు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు సంబంధించిన అన్ని ద్రువ్రాలతోపాటు వాహనాలను నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సీఐ సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అమ్మకం, వాడకం రెండూ నిషేధమని హెచ్చరించారు.

## స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో

# అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు

- ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించే పని చేయాలనేది మా లక్ష్యం ప్రభుత్వ లక్ష్యం
- ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతున్నారు చదువు చెబుతున్నారనే టాక్ సమాజంలో రావాలి
- ప్రభుత్వ బడుల లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థులకు న్యాయమైన విద్యను బోధించే బాధ్యత ఉపాధ్యాయులది
- నాంపల్లి మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**నాంపల్లి వెలుతురు అక్టోబర్ 25:**

సెప్టెంబర్ 05 గురుపూజోత్సవ సందర్భంగా విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యను బోధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శనివారం రోజున నాంపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు... ఈ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు.. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువే దైవంతో సమానం స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు ప్రతి మనిషికి అన్నింటికంటే ముఖ్యమైనది విద్య మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తి దొంగిలించబడుతుంది కానీ విద్యతో సముపార్జించిన జ్ఞానం తరగనిది ఎవరు దొంగిలించలేనిది పిల్ల చదువు మీద ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిన అది తక్కువే మునుగోడు నియోజకవర్గంలో 330 పాఠశాలలు ఉంటే వాటిలో 10 వేల మంది స్టూడెంట్స్ లేరు.. సగటున ఒక పాఠశాల 30 నుండి 35 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు ప్రభుత్వ పాఠశాల విద్యపై ప్రజలకు నమ్మకం కలగాలి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలనేది నా ముందున్న లక్ష్యం మొదటగా అన్ని మండల కేంద్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ బడులను నిర్మించబోతున్నాం ప్రభుత్వ బడుల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మునుగోడు నియోజకవర్గంలో తీసుకుంటున్న నిర్ణయాలే రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలుగా మారుతున్నాయి మునుగోడు మోడల్ ఫ్యూచర్ తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. ఆ విధంగా ఆలోచన చేస్తున్నాం ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించేలా పనిచేయాలనేదే మా లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజలకు సర్వీస్ చేయాలంటే ఉపాధ్యాయులు కూడా సహకరించాలి ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తమ సొంత పిల్లలలాగా భావించి నాణ్యమైన విద్యను అందించాలి ప్రభుత్వ బడుల మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించే బాధ్యత ఉపాధ్యాయులది ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతున్నారు చదువు చెప్తున్నారనే టాక్ సమాజంలో రావాలి మునుగోడు నియోజకవర్గంని రోల్ మోడల్ గా తీర్చిదిద్దే విషయంలో నాతోపాటు ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కావాలి విద్య వైద్యం అనేవి రెండు కండ్ల లాంటివి.

# మండల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అవకాశం

**జనగామ రూరల్ వెలుతురు అక్టోబర్ 25:**

జనగామ మండలంలోని మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కలెక్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పెంబర్తి గ్రామంలోని శ్రీ అయ్యప్ప ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ బాల్దే సిద్ధిలింగం తెలిపారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కలెక్షన్ పథకం ద్వారా మండలంలో ఉన్న మహిళలకు ఇంటి అవసర నిమిత్తం గ్యాస్ కలెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని,రేషన్ కార్డు కలిగి ఉండి ఇంతవరకు ఆ రేషన్ కార్డు లో ఉన్న పేర్లలో ఎవ్వరి పేరు మీద కూడా గ్యాస్ కనెక్షన్ లేని వారు ఈ పథకానికి అర్హులన్నారు. మరిన్ని వివరాలకి ఆఫీసు ఇంచార్జి చంద్రమౌళి ఫోన్.9912968106 నెంబర్ లో సంప్రదించండి లేదా సంబంధించిన తెల్ల రేషన్ కార్డు,రేషన్ కార్డులో ఉన్న అందరి ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్, మూడు పాస్ ఫోటోలు,ఓటర్ ఐడి,ఫోన్ నెంబర్, జిరాక్సులు తీసుకొని పెంబర్తి లోని గ్యాస్ ఆఫీస్ వద్దకు రాగలరని తెలియజేశారు.




# స్రవంతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**విద్యార్థులకు పలు సూచనలు చేసిన సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవితా దేవి...**




**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్రవంతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవితా దేవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చని ఆమె తెలిపారు. మహిళలపై లేదా బాలికలపై దుర్వినియోగం జరిగితే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మోటార్ వాహన చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, ఉచిత న్యాయసేవలపై విద్యార్థులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు కనబడితే వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా, సందీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమాచారి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతలతో నిండిన గంగ్వార్- అల్లాదుర్గ్ రహదారి.. వాహనదారులకు నరకయాతన!

**రహదారి దుస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండల పరిధిలోని గంగ్వార్ నుండి అల్లాదుర్గ్ వరకు ఉన్న రహదారి ప్రస్తుతం గుంతలతో నిండిపోయి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి దుస్థితిని స్వయంగా పరిశీలించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రహదారి తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాలను కలిపే కీలక అంతర్ రాష్ట్ర రహదారి. అంతే కాకుండా న్యాల్‌కల్, హద్నూర్, అల్లాదుర్గ్ వంటి మండలాలను కలిపే ప్రధాన మార్గం, ప్రఖ్యాత మెదక్ చర్చ్, నిమ్జ్ (NIMZ) వంటి ప్రదేశాలకు వెళ్లే వాహనాలు కూడా ఈ మార్గం గుండా ప్రయాణిస్తాయి. కానీ ప్రస్తుతం రహదారి పరిస్థితి చూస్తే రహదారి కాకుండా గుంతలతో నిండిన మైదానంలా మారిందని అన్నారు. హద్నూర్ నుండి -న్యాల్‌కల్ మధ్య భాగంలో పెద్ద గుంతలు ఉండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయని, చీకటి పడ్డ తర్వాత ఆ గుంతలు కనిపించక ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడిందని నరోత్తం పేర్కొన్నారు. వర్షాలు పడినప్పుడు ఆ గుంతల్లో నీరు నిలిచి ప్రయాణికులు ప్రాణభయంతో ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఈ కీలక రహదారిపై ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. గతంలో అయినా అధికారులు కనీసం గుంతలు పూడ్చేవారు. కానీ ఇప్పుడు ఆ స్థితి కూడా లేదు. ప్రజల కష్టాలు, వాహనదారుల నరకయాతనపై ప్రభుత్వానికి ఎలాంటి శ్రద్ధ లేదని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఈ నిర్లక్ష్యాన్ని గమనించి సరైన సమయంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అలాగే, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చి రహదారిని మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు స్వామిదాస్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శెనకుంట చెరువు సుందరీకరణకు శంకుస్థాపన





**చండూరు వెలుతురు అక్టోబర్ 25:**

చండూరు పట్టణంలో 2.90 కోట్ల వ్యయంతో శనిగచెరువు ( చిన్న కుంట చెరువు ) సుందరీకరణ పనులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం స్థానిక నాయకులతో కలిసి కట్టను చెరువును పరిశీలించిన గౌరవ ఎమ్మెల్యే.

# చండూరు మున్సిపాలిటీ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చండూరు వెలుతురు అక్టోబర్ 25:**

చండూరు పట్టణంలో రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రోడ్డు వెడల్పులో భాగంగా ఉన్నత పాఠశాల వద్ద అడ్డుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ను అక్కడ నిర్మించిన డ్రైనేజీ కాలువను పరిశీలించారు, యజమానులతో మాట్లాడి అడ్డుగా ఉన్న షాపుల ని తొలగించాలని స్థానిక నాయకులకు అధికారులకు సూచించారు, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## సిపి సజ్జనార్ ఫోటోతో సైబర్ మోసాలు

**హైదరాబాద్,అక్టోబరు25 ( వెలుతురు):**

హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఫోటోతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్‌లో సజ్జనార్ ఫోటో డీపీగా పెట్టుకొని సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. వాట్సప్‌లో డీపీగా నా ఫోటోపెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారు. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. అలాంటి సందేశాలకు స్పందించవద్దు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి రిపోర్టు చేయండి. సైబర్ నేరాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపొద్దని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## కోహిర్ మండలంలోని పాఠశాలను ఆకస్మికంగా తనఖీలు చేసిన ఎంఇఓ జాకీర్ హుస్సేన్





**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలోని పలు పాఠశాలలను శనివారం మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఎంపీపీస్ మద్రి, ఎంపీపీస్ గుర్జువాడ, GPS గుర్జువాడ, ఎంపీపీస్ రాజనెల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, SA1 పరీక్షా సెంటర్లు, మధ్యాహ్న భోజనం పథకం, తరగతి వారీ విద్యార్థుల ప్రగతి, పాఠశాల పరిశు భ్రతను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సమయంలో తల్లిదండ్రుల సమావేశాలను కూడా నిర్వహించి, పాఠశాల అభివృద్ధికి పలు సూచనలు మరియు సలహాలను అందించారు. బాగా చదివే విద్యార్థులు, కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథనోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బి. జినరాజ్, మొహమ్మద్ అలీ జక్కీ అన్వార్ ఖాన్, శ్రీధర్ గౌడ్, జి. ప్రసాదరావు, రాము శివకుమార్, సిఆర్పి యాదయ్య పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

**- పేట బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్**

**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 25 :**



మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన రేషన్ కార్డు దారులకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్. పేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ శనివారం పేర్కొన్నారు.. ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం రేషన్ కార్డు.. రేషన్ కార్డులు ఉన్న కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు.. మూడు ఫోటోలు.. బ్యాంక్ అకౌంట్.. కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ పేపర్లను అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీ డీలర్ల వద్ద అందజేయాలన్నారు.. ఈ అవకాశాన్ని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సద్యోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో వెలుగులా మెరిసిన హనుమాన్ మందిరం

-భక్తి శ్రద్ధలతో దీపారాధన





**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ హనుమాన్ మందిరంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు ఘనంగా దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడింది. మహిళలు, పురుషులు, చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొని 2100 నెయ్యి దీపాలు వెలిగించి భగవంతుని ఆశీస్సులు కోరుకున్నారు. భజనలతో, హరినామస్మరణతో వాతావరణం ఆధ్యాత్మికమై మారింది. కార్తీకమాసం పవిత్రతను కాపాడుతూ ప్రతీ ఏడాది ఈ విధంగా దీపారాధనను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. దీపాల కాంతితో హనుమాన్ మందిరం వెలుగులా మెరిసిపోగా భక్తుల భక్తి భావం అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం హనుమాన్ మందిరంలో భక్తులు చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ హనుమాన్ పారాయణం నర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ కాలనీ ల భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆక్రమిత కాశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘన

**- పాక్ తీరును ఐరాసలో ఎండగట్టిన భారత్**

**న్యూఢిల్లీ,అక్టోబర్25( వెలుతురు):** ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్ కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. అక్కడ ఏనాడు ఇది కనిపించదన్నారు. అలాగే ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించు కుంటున్నారని తెలిపారు. ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుదైవ కుటుంబకం అని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా చూడటం, అందరికీ న్యాయం, గౌరవం కోసం తన గొంతుకను వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఆశాకిరణంగా యూఎన్ స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. వలస రాజ్యాల నిర్మూలనకు సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు.

# 2029 లో దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- ఎంపిటిసి శెట్టి నర్సింలు**

**- ఓట్ చోర్ గద్ది చోడ్ పై శేకపూర్ గ్రామాల్లో సంతకాల సేకరణ...**

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 25:** దేశంలో జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే సత్తాలేక బీజేపీ పార్టీ ఓటు చోరీ చేసి గెలిచిందని, బీజేపీ ఓటు చోరీని ప్రజాక్షేత్రంలో ఐక్యంగా ఉండి అడ్డుకుంటామని, ఏది ఏమైనా 2029 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి కేంద్రంలో అధికారంలో రావడం ఖాయం అని శేకపూర్ గ్రామ తాజా మాజి ఎంపిటిసి శెట్టి నర్సింలు అన్నారు. శనివారం నాడు జహీరాబాద్ మండలంలో భాగమైన శేకపూర్ గ్రామంలో పార్టీ అధిష్టానం





ఆదేశాల మేరకు మాజి ఎంపిటిసి శెట్టి నర్సింలు, మల్చేల్మా సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ షేక్ ఇమాం పటేల్ లు పార్టీ శ్రేణులతో కలిసి ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమం చెపడుతూ బీజేపీ చేస్తున్న ఓట్ల దొంగతనంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలును సమర్థవంతంగా చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ఐదేళ్ల కాలానికి సంబందించిందని, గెలిచిన నాటి నుంచి ఐదేళ్లలో ఎప్పుడైనా అమలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో తాజా మాజి ఎంపిటిసి శెట్టి నర్సింలు, సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ ఇమాం పటేల్, మాజి ఉప సర్పంచ్ దోమ తుక్కరం ముదిరాజ్, బుతపిల్లి నారాయణ ముదిరాజ్, సంజీవులు, షేక్ అహేమద్, అంజన్న అనేగుంట, మొహమ్మద్ యూనుస్, మంగలి నర్సింలు, నాగేందర్ యాదవ్, ఖాజామియా ఖురేషి, మొహమ్మద్ ఇబ్రహీం, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి నిధులతో వేసిన బోరుబావి ప్రారంభం

**శంకరపట్నం వెలుతురు అక్టోబర్ 25:** శంకరపట్నం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఎంపీ నిధుల నుండి వేసిన బోరుబావిని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి హస్పటల్ కు వస్తున్న రోగుల అవసరం నిమిత్తం కోరగానే బోర్ వేయించిన బండి సంజయ్ కుమార్ కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు జంగ జైపాల్, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కనకం



సాగర్, పడాల వెంకటలక్ష్మి, బొజ్జ సాయి ప్రకాష్, గూళ్ల రాజు, తోట అనిల్, పంజాల అనిల్, గొల్లిపెల్లి వెంకటేశం, నర్సయ్య, తాడవేణి రవి, సంపత్ లతో పాటు సుపర్వేజర్ అనిల్, ఏ.ఎన్.ఎం. శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమంలకు శంకుస్థాపన చేసిన ఏమ్మెల్యే, ఏమ్మెల్సీ



నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.





నాంపల్లి మండలం పసునూరు గ్రామం నుండి వెంకటం పేట మీదుగా సాగర్ రోడ్డు వరకు 25 కోట్ల రూపాయల వ్యయంతో డబుల్ రోడ్డు పనుల నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నాంపల్లి వెలుతురు అక్టోబర్ 25:** నాంపల్లి మండల కేంద్రంలో 24 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి కేతపల్లి క్రాస్ రోడ్ వరకు నిర్మించనున్న నాంపల్లి పట్టణ పోర్షన్ రోడ్డు వెడల్పు పనులు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవం కూడా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గాంధీ పార్కులో మొదటిసారిగా నిర్వహిస్తున్న యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బూడిద లింగయ్య యాదవ్ సదర్ సమ్మేళన కార్యక్రమానికి భారీగా హాజరైన యాదవ కుటుంబ సభ్యులు... రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యాదవ ఎమ్మెల్సీ ఒక్కడే నెల్లికంటి సత్యం ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న యాదవ సోదరులందరికీ నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు మొదటిసారిగా చౌటుప్పల్ పట్టణంలో సదర్ సమ్మేళన నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది.. గతంలో మునుగోడులో సదరు సమ్మేళనం లో పాల్గొనడం జరిగింది.. సదరు సమ్మేళనం నిర్వహించిన పాక చిరంజీవి కుటుంబ సభ్యులకు నా అభినందనలు. మాట ఇస్తే తప్పరని యాదవ కులస్తులకు పేరు ఉంది యాదవకులానికి భవిష్యత్తులో నా తరపున అన్ని సహకారాలు అందిస్తా.. కాంగ్రెస్ మాట ఇచ్చిన ప్రకారం.. నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగింది.. మంచి నాయకుడు ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 25:**

# హరీష్ రావుకు సవాల్ మేరకు సిద్దిపేటకు మంత్రి

## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**సిద్ధిపేట,అక్టోబర్25( వెలుతురు):** మాజమంత్రి హరీష్ రావుకు సవాల్ విసిరిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సిద్దిపేట వెంకటేశ్వర ఆలయానికి వచ్చారు. ఆ స్వామి ఆశిస్సులు కోరుకుంటున్నట్లు చెప్పారు. పేద, బలహీన వర్గాల నుంచి ఎదిగామని.. తమకు పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చకు రాని మాటలు.. మాట్లాడినట్లుగా ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పటం





సరికాదన్నారు. తమను అవమానపరిచేవిధంగా మాట్లాడటం సమంజసం కాదని, ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలకు మీరేం చేశారో.. 20 నెలల్లో మేము ఏం చేశామో సచివాలయం దగ్గరున్న అంబేద్కర్ విగ్రహం వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిద్దిపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ జెండాను నమ్ముకుని పనిచేస్తున్నామని, ఏదేమైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లాలన్నారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించామని, కేవలం 20 నెలల్లో భారాస నాయకులకు ఇంత ఆక్రోశం ఎందుకని ప్రశ్నించారు. వ్యక్తిగత దూషణలు కాకుండా అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పటికీ వడ్డీ కడుతున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో త్వరలోనే తెలుస్తుందన్నారు. హరీశ్‌రావు తన అనుచరులతో తిట్టించటం బాధగా ఉందని, వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వైద్యురాలి ఆత్మహత్యపై దర్యాప్తు

- తొలుత ఫిర్యాదుపై ఎందుకు స్పందించలేదు
- బిజెపి ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ ఎదురుదాడి

**ముంబై, అక్టోబర్25( వెలుతురు):**
మహారాష్ట్రలో ఓ మహిళా వైద్యురాలి (26) ఆత్మహత్య సంచలనంగా మారింది. సతారా జిల్లా ఆస్పత్రిలోనే వైద్యురాలు ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు ముందు నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసిపెట్టింది. ఎస్ఐ గోపాల్ బద్నే తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని ఆరోపించింది. ఐదు నెలల్లో పలుమార్లు తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. అతడి వేధింపుల వల్లే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపింది. పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు వాపోయింది. ఇక సూసైడ్ నోట్‌లో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓ ఎంపీ, అతడి సహాయకుల నుంచి తీవ్రమైన బెదిరింపులు వచ్చాయని ఆరోపించింది. ఇక వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు పదేపదే తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపింది. అందుకు నిరాకరించడంతో ఎస్ఐ గోపాల్ బద్నేతో పాటు మరికొందరు పోలీసు అధికారులు తనను వేధింపులకు గురిచేశారని ఆరోపించింది. ఇక ఎస్ఐ గోపాల్ బద్నే తనపై ఐదు నెలలుగా అత్యాచారం చేస్తున్నాడని.. పైగా



మానసికంగా, శారీరకంగా హింసించాడని వాపోయింది. ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై కూడా ఇవే రకమైన ఆరోపణలు వైద్యురాలు చేసింది. సూసైడ్ నోట్ ఆధారంగా ఎస్ఐ గోపాల్ బద్నే, ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే విచారణలో ఎస్ఐ గోపాల్ బద్నే-వైద్యురాలు బంధువులేనని తేలింది. బంధువు ముసుగులో ఎస్ఐ.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం పొలిటికల్ టర్న్ తీసుకుంది. బీజేపీ కూటమి ప్రభుత్వం నిందితులను కాపాడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నామ్‌దేవ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో కీలక పోస్టు పెట్టారు. రక్షించాల్సి పోలీసులే.. వైద్యురాలిపై వేధింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. తొలుత ఆమె పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే పోలీసులను రక్షిస్తోందని.. అందుకే దురాగతాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఆరోపణలను బీజేపీ నాయకురాలు చిత్ర వాఘ్ ఖండించారు. ఇది సంఘటన దురదృష్టకరమని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

- ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు
- బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..అంతలోనే ప్రమాదం
- వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, అక్టోబర్25( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన



దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

- హైదరాబాద్ సిటీసివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ
- పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు



**హైదరాబాద్, అక్టోబర్25( వెలుతురు):**
అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఏఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ఠ దెబ్బతింటోందని నటీనటులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

# ఔటర్ వద్ద బోల్తా పడ్డ ట్రావెల్స్ బస్సు



**హైదరాబాద్,అక్టోబరు25 (ఆర్ఎన్ఎ):**
హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

# అమెరికా టెక్నాలజీ దొంగతనానికి చైనా, రష్యా ఎంత పెద్ద ప్లాన్

**న్యూయార్క్ అక్టోబర్25( వెలుతురు):**
పెళ్లంటే నచ్చి చేసుకునే వేడుక. పిల్లలు అంటే మోయాలనిపించే బరువు.. అందువల్లే మన దేశంలో వివాహ వ్యవస్థ ఇంత బలంగా ఉంది. బయట ప్రపంచంలో వివాహ వ్యవస్థ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ.. మనదేశంలో కూడా విడాకులు పెరిగిపోతున్నప్పటికీ.. ఇప్పటికీ కూడా వివాహ వ్యవస్థ బలంగానే ఉంది. దీనికి కారణం మన సమాజం లో విలువలు ఉండడమే. అయితే ఇప్పుడు ఈ వివాహన్నే కొన్ని దేశాలు సీక్రెట్ ఆపరేషన్ కోసం ఉపయోగించుకుంటున్నాయి. శత్రువుల రహస్యాలు తెలుసుకోవాలంటే కొన్ని దేశాలు చిత్రవిచిత్రమైన పద్ధతులను అవలంబిస్తున్నాయి. శత్రుదేశాలలో పనిచేసే యుద్ధ రంగ నిపుణుల దగ్గర నుంచి రహస్యాలు సేకరించడానికి వలపు వలలు ప్రయోగించేవారు. అందమైన మహిళలను ఎరగా వేసి.. వారి ద్వారా రహస్యాలను తెలుసుకునేవారు. ప్రత్యర్థుల రహస్యాలను తెలుసుకోవడానికి కాలంతోపాటు అనేక కొత్త కొత్త విధానాలను అమలు చేస్తున్నారు. అమ్మాయిలకు లొంగని వారిని డబ్బులు చూపించి తమ దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడు ఈ విధానాలు కూడా పాతదిగా మారిపోయాయి. ఎందుకంటే సాంకేతికతకు కొత్త అర్థం చెప్పే సిలికాన్ వ్యాలీ ప్రాంతంలో ఒక కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది. ఈ విధానానికి "సెలి వార్ ఫేర్" అనే పేరు పెట్టారు. ఇది అక్కడి కంపెనీల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. వివిధ సంస్థల రహస్యాలను తెలుసుకోవడానికి



చైనా, రష్యా వంటి దేశాలు దీనికి తెరలేపినట్టు తెలుస్తోంది.వలపు వలలో ముందుగా అందమైన అమ్మాయిలు తమ అందచందాలను ఎరగా వేస్తుంటారు. ఆ తర్వాత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కొందరైతే రహస్యాలతో పాటు డబ్బులు కూడా డిమాండ్ చేస్తుంటారు. ఆ తర్వాత వారు మాయమవుతారు. అందమైన అమ్మాయిలు టార్గెట్ ప్రజలతో కలిసి ఉన్నప్పుడు వాటిని వీడియో తీస్తారు. ఆ వీడియోలను బయటపెడతామని బెదిరించి డబ్బులు లేదా రహస్యాలను చెప్పాలని డిమాండ్ చేస్తారు. అయితే ఇతర ఆపరేషన్లు చేయడంలో చైనా, రష్యన్ ఆపరేటర్లు సిద్ధహస్తులు. అయితే ఇప్పుడు వలపువలలో సరికొత్త విధానాన్ని ఈ రెండు దేశాల ఆపరేటర్లు అనుసరిస్తున్నారు. వలపు వల విసరడం మాత్రమే కాదు.. ఆ మహిళలతో ఆ వ్యక్తులకు పెళ్ళి కూడా చేస్తున్నారు.. పిల్లలను కనేలా ప్రోత్సహిస్తున్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా రహస్యాలు తెలుసుకుంటున్నారు. ఆ తర్వాత పిల్లల్ని వదిలేసి విడాకులు తీసుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు.అమెరికన్ ఐటి నిపుణులను టార్గెట్ చేస్తూ చైనా, రష్యా ఇటువంటి విధానాలకు పాల్పడుతున్నాయని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. చైనాలో పెట్టుబడి పెట్టే కంపెనీల అధిపతులు ఇటువంటి విషయాలలో జాగ్రత్తగా ఉండాలని పా మిల్ కన్సల్టింగ్ చీఫ్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ జేమ్స్ మాల్వెనన్ హెచ్చరించాడు. ఈ తరహా మోసాన్ని తాను ఇటీవల స్వయంగా చూసినట్టు ప్రకటించాడు. అందమైన అమ్మాయిలనుంచి సోషల్ మీడియాలో అభ్యర్థనలు పెరిగిపోవడమే ఎందుకు నిదర్శనం అని అతను పేర్కొన్నాడు. అదే కాదు ఇటీవల కాలంలో వర్జీనియా ప్రాంతంలో ఓ వ్యాపార సమావేశం జరిగింది. ఆ సమావేశానికి అనుమతి లేకుండానే ఇద్దరు అందమైన చైనీస్ అమ్మాయిలు ప్రవేశించడానికి ప్రయత్నించారు. అయితే సెక్యూరిటీ సిబ్బంది ముందుగానే గుర్తించి వారిని వెనక్కి పంపించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం వారి దగ్గర ఉండడాన్ని వ్యాపారస్తులు నమ్మలేకపోతున్నారు. ఇటీవల కాలంలో ఓ సున్నితమైన ప్రాజెక్టులో అమెరికా దేశానికి చెందిన స్పేస్ ఇంజనీర్ కు భాగస్వామ్యం ఉంది. అయితే అతడి నుంచి రహస్యాలు తెలుసుకోవడానికి ఓ రష్యన్ మహిళ అందచందాలను ఎరవేసింది. ఆ తర్వాత అతన్ని పెళ్లి చేసుకుంది.. చివరికి అసలు విషయం తెలియడంతో ఆమెకు అమెరికా సైంటిస్ట్ విడాకులు ఇచ్చాడు.

## కర్నూలు ఘటనలో బైకర్ స్నేహితుడి విచారణ



**కర్నూలు, అక్టోబర్25( వెలుతురు):**
కర్నూలు బస్సు ప్రమాదంపై పోలీసులు వేగంగా దర్యాప్తు చేస్తున్నారు. శివశంకర్ స్నేహితుడిని వారు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం వేకువజామున స్నేహితుడు ఎర్రిస్వామితో కలిసి శివశంకర్ ద్విచక్ర వాహనంపై డోన్‌కు బయలుదేరాడు. వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో వారిద్దరు ఎగిరిపడ్డారు. ఘటనాస్థలిలోనే శివశంకర్ మృతి చెందగా.. ఎర్రిస్వామికి గాయాలయ్యాయి. దీంతో ఎర్రిస్వామి ఘటనాస్థలి నుంచి వెళ్లిపోయాడు. ప్రమాద ఘటనపై అతడిని పోలీసులు విచారిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు ్తన్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. శివశంకర్ ప్రయాణిస్తున్న బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

## మూసాపేట గూడ్స్‌షెడ్‌లో అగ్నిప్రమాదం

- భారీగా దగ్ధమైన లిక్కర్ నిల్వలు



**హైదరాబాద్,అక్టోబర్25( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇండియన్ కంటైనర్స్ కార్పొరేషన్ డిపోలో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. గోదాంలో నిల్వ ఉంచిన రసాయన విభాగంలో మంటలు ఎగిసిపడ్డాయి. కార్పొరేషన్ గోదాంలో ఉన్న లిక్కర్ నిల్వ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి 6 ఫైర్ ఇంజన్లు చేరుకుని,నలువైపుల నుంచి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించారు. మంటల్లో పెద్ద ఎత్తున లిక్కర్ దగ్ధమైనట్లు అధికారులు గుర్తించారు. కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం వాటిలినట్టు గుర్తించారు. ఈ అగ్నిప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నార్సింగ్‌లో హిట్ అండ్ రన్ కేసు

- కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి

**హైదరాబాద్,అక్టోబర్25( వెలుతురు):**
హైదరాబాద్ నార్సింగి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదర్ షాకోట్ చౌరస్తా దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే, హైదర్ షాకోట్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే వ్యక్తిని గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ సందర్భంగా కృష్ణ కారు చక్రాల కింద నలిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఇక, స్థానికులు ఆ కారును ఆపేందుకు ప్రయత్నించినా, మితిమీరిన వేగంతో డ్రైవర్ తప్పించుకున్నాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ, పారిపోయిన కారును గుర్తించేందుకు విచారణ కొనసాగిస్తున్నారు.

## కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్‌టిఏ

- ప్రైవేట్ బస్సుల్లో విస్తృత తనిఖీలు
- లక్షల్లో జరిమానాలు విధింపు



**అమరావతి, అక్టోబర్25( వెలుతురు):**
కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు వించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు, ÷ర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి.. ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. ఇప్పటికే విజయవాడ నుంచి బెంగళూరు, హైదరాబాద్ వైపు వెళ్లే పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి పలు ట్రావెల్స్ సంస్థలు..

# జగన్ పై చర్యలు తీసుకుంటారా...



**విజయవాడ, అక్టోబర్25( వెలుతురు):** సెంబ్లీకి వెళ్లేందుకు భయపడుతున్న జగన్ రెడ్డి అసెంబ్లీని కించ పరిచారు. బాలకృష్ణ తాగి అసెంబ్లీకి వచ్చారని అడ్డగోలుగా మాట్లాడారు.స్పీకర్ నుంచి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ మధ్య నర్సీపట్నం వెళ్లినప్పుడూ స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆయన ఇలా మాట్లాడటం అసెంబ్లీని కించ పర్చడమేనని కూటమి నేతలు వరుసగా తెరపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండానే కించ పరిచారు.. ఇప్పుడు ఆయనకు సంబంధం లేకుండా అసెంబ్లి జరుగుతున్నా.. అదే పని చేశారు. ఇదంతా కూటమి నేతలు ఎందుకు చెప్పుకుంటున్నారు?. ఆయనపై చర్యలు తీసుకోవాలనుకుంటున్నారా? తీసుకుంటామని బెదిరిస్తున్నారా?ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా కరణం బలరాం.. అసెంబ్లీకి సంబంధం లేని కార్యక్రమంలో ఎక్కడో బయట.. స్పీకర్ గా ఉన్న సురేశ్ రెడ్డిపై విమర్శలు చేశారు. కరణం బలరాంపై అప్పటికే పగ పెంచుకున్న వైఎస్ అండ్ కో.. ఆయనను ఎలాగైనా శిక్షించాలనుకున్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి దూకుడుగా మాట్లాడటం ఇష్టం లేక ..ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడానికి దాన్ని కారణం చేసుకున్నారు. బయట అసెంబ్లీని కించపరిచారని.. చర్యలు తీసేసుకున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి అంత కంటే ఎక్కువగా మాట్లాడుతున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై జగన్ అసభ్యంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో బాలకృష్ణ గురించి అనుచితంగా మాట్లాడారు. బాలకృష్ణ తాగి వచ్చారన్నదానికి ఆయన దగ్గర ఉన్న ఆధారాలేమిటో బయట పెట్టాల్సింది. అసెంబ్లీ గౌరవాన్ని తగ్గించడానికే జగన్ రెడ్డి కుట్రపూరితంగా ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. అయితే జగన్ రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి కూటమికి ధైర్యం ఉండదు. పెద్దగా అవకాశం కూడా లేదు. ఎందుకంటే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాని ఆయన .. రాళ్లేస్తున్నారు.జగన్ పై చర్యలు తీసుకోవాలంటే సస్పెన్షన్ ఒక్కటే మార్గం కాదు.. అనర్హతా వేటు కూడా వేయవచ్చు. మరో ఇరవై రోజుల అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే ఆయన అరవై రోజుల కోటా పూర్తవుతుంది. అప్పుడు అనర్హతా వేటువేయవచ్చునని డిప్యూటీ స్పీకర్ చెబుతున్నారు. అప్పుడైనా ఆ నిర్ణయం తీసుకుంటారో లేదో చెప్పడం కష్టం కానీ.. ఏ చర్యలు తీసుకోకుండా ఇలా.. జగన్ కించపరిచాడని.. అవమానించాడని మాట్లాడుతూ పోతే ఆయన ఇంకా మాట్లాడుతూనే ఉంటారు. ప్రజలు కూడా అలవాటుపడిపోతారు.

# లాలూ రాజకీయాన్ని తట్టుకోలేకపోయిన రాహుల్ !



**పాట్నా అక్టోబర్25( వెలుతురు):** బీహార్‌లో ఆలూ ఉన్నంత కాలం లాలూ ఉంటాడని గతంలో తన హవా బీభత్సంగా సాగుతున్నప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ అనేవారు. ఇప్పుడు ఆయన హవా తగ్గిపోయినా ..అనారోగ్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా తన హవా మాత్రం అలాగే కొనసాగిస్తున్నారు. బీహార్ లో కాంగ్రెస్ ను చాలా సింపుల్ గా దారిలోకి తెచ్చారు.కాంగ్రెస్, ఆర్జేడీ,కమ్యూనిస్టులతో పాటు వీఐపీ అనే మరో పార్టీతో కలిసి ఇండీ కూటమి ఉంది. ఈ కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ ను ప్రకటించాలని అనుకున్నారు.కానీ కాంగ్రెస్ నేతలు అడ్డుపడ్డారు. అలా ఎలాప్రకటిస్తారని బెట్టు చేశారు. మాకు భారీగా సీట్లు కావాలని పట్టుబట్టారు. కానీ లాలూ యాదవ్ చాలా సింపుల్ గా డీల్ చేశారు. ఎంతలా అంటే.. వెంటనే బీహార్ కు అశోక్ గెహ్లాట్ ను పంపించారు. సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ ను ప్రకటింపచేశారు. ఉపముఖ్యమంత్రిగా వీఐపీ పార్టీ నేతను ప్రకటించారు. అంటే కాంగ్రెస్ కు డిప్యూటీ సీఎం కూడా లేదన్నమాట.రెండో డిప్యూటీ సీఎం ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని గెహ్లాట్ కవర్ చేసుకున్నారు. కూటమిలో సీట్ల సర్దుబాటు ఆలస్యం కావడం తమ సీట్లను తాము ప్రకటించుకుని.. తమ అభ్యర్థుల్ని కూడా ఆర్జేడీ ఇతర పార్టీలు ప్రకటించుకుని నామినేషన్లు వేశారు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని సీట్లు ఇస్తే అందులో నామినేషన్లు వేయాల్సి వచ్చింది. ఐదారు చోట్ల కాంగ్రెస్ తో పాటు ఆర్జేడీ సభ్యులు కూడా పోటీ పడుతున్నారు.

# ఆ అవినీతి అధికారి ఆదాయం చూస్తే....

**భోపాల్, అక్టోబర్25( వెలుతురు):**



లంచాలు తీసుకోవడంపై ప్రభుత్వం ఎన్నో రకాలుగా చర్యలు తీసుకుంటున్నా.. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ తీరు మార్చుకోవడం లేదు. ఏదోరకంగా కొన్ని పనులు పూర్తి చేయడానికి లంచంగా డబ్బు రూపంలో, వస్తువుల రూపంలో తీసుకుంటూ ఉన్నారు. అలా కోట్ల రూపాయల సంపాదిస్తున్నారు. ఇటీవల సిబిఐ జరిపిన దాడుల్లో ఓ పి డబ్ల్యూ డి రిటైర్డ్ డైరెక్టర్ ఆస్తులు చూసి అధికారులు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా చర్చ నియాంశంగా మారింది. అతని కి కోట్ల రూపాయల ఆస్తులు మాత్రమే కాకుండా 17 టన్నుల తేనె, వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ వంటివి బయటపడ్డాయి మధ్యప్రదేశ్ పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ గా పనిచేసిన గోవిందు ప్రసాద్ మెహ్రా అవినీతి భాగవతం తెలిసి దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి కృచేసింది. కొంతమంది ఈయన ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టారనే ఆరోపణలతో ఫిర్యాదులు చేశారు. దీంతో మధ్యప్రదేశ్ లోకయుక్త అధికారులు భోపాల్, నర్మదాపురం జిల్లాల్లో మెహ్రాకు సంబంధించిన నివాసాలు, వ్యాపార కార్యకలాపాలపై ఏకకాలంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో అతని కి సంబంధించిన వ్యాపారాలు, ఇళ్ల నుంచి రూ. 36 లక్షల కు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2.6 కిలోల బంగారం పట్టుకున్నారు. 5.5 కిలోల వెండిని గుర్తించారు. అయితే స్థిరాస్తులు లెక్కలేనని ఉన్నాయి. జీవిత బీమా పాలసీలు, షేర్ సర్టిఫికెట్లు లభించాయి. ఒక నివాసంలో రూ. 56 లక్షల విలువైన ఫిక్సిడ్ డిపాజిట లు లభించాయి. అలాగే ఫోర్డ్ ఎండీవర్, స్కోడా స్లావియా, కియా సోనేట్, మారుతి సియాజ్ వంటి లగ్జరీ కార్లను గుర్తించారు.అయితే వీటన్నిటికంటే ఆశ్చర్యకరమైన ఆస్తులను కనుగొన్నారు. అతనికి sohagpoor తాలూకా షైనీ అనే గ్రామంలో వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ ను నిర్మించారు. ఈ ఫామ్ హౌస్ లో 32 కాటేజీలు ఉన్నాయి. వీటి మధ్య కృత్రిమంగా నిర్మించిన చెరువు ఉంది. దీనిని రిసార్టుగా మార్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే వ్యవసాయ ఉపకరణాలు, కృతిమంగా నీటి కొలనులు ఏర్పాటు చేశారు. ఆరు ట్రాక్టర్లు, చేపల పెంపకం చెరువులు వంటివి ఉన్నాయి. వీటన్నింటికీ మించి 17వేల కిలోల తేనె నిల్వలు లభించాయి. మెహ్రా తేనెటీగల పెంపకం వ్యాపారంలో ఉన్నారని అనడానికి ఇదే నిదర్శనం. అలాగే భోపాల్లోని గోవిందపురం పారిశ్రామిక ప్రాంతంలో పివిసి పైపుల తయారీ కర్మాగారం కూడా గుర్తించారు.మెహ్రా అధికారిగా ఉన్నప్పుడు కొన్ని ఆస్తులను తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద బినామీ ఆస్తులుగా కూడబెట్టినట్లు గుర్తించారు. ఈయన 1984 బ్యాచ్ సివిల్ ఇంజనీర్. 2024 ఫిబ్రవరిలో చీఫ్ ఇంజనీర్ గా ఉన్న సమయంలో పదవీ విరమణ చేశారు. ఒక అధికారి ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతోంది.

# హడావిడాతో సరా...



**కర్నూలు, అక్టోబర్25( వెలుతురు):** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మరణించారు. కారణం ఏమిటి.. ఎలా జరిగింది అన్నది పక్కన పెడితే .. అది ప్రమాదం. ప్రమాదాల్ని ఎవరూ ఆపలేరు. ఆ.. ఏం జరుగుతుందిలే అన్న నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయి. కానీ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వీలైనంతగా ప్రాణనష్టం తగ్గడానికి తగ్గ మార్పు, చేర్పులు ఉండాలి. రూల్స్ కఠినంగా పాటించాలి. కానీ అలాంటివేమీ మన దగ్గర ఉండవు. ప్రమాదం జరిగ్గానే బస్సుల్లో ఈ ఉల్లంఘనలు ఉన్నాయని మొత్తం ట్రావెల్స్ మీద మీడియా విషం చిమ్మేస్తుంది. అంతా అవినీతేనని తేల్చేస్తారు. అప్పటికప్పుడు అధికారులు కూడా కొంత హడావుడి చేస్తారు.కానీ పరిస్థితుల్లో మార్పు మార్పు రాదు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేయడం వల్ల ఏం ప్రయోజనం ఉంటుంది.ఆ .. ఏం జరుగుతుందిలే అని అనుకునే నిర్లక్ష్యం అన్ని చోట్లా పేరుకుపోయింది. ప్రతి చిన్న విషయాన్ని సీరియస్ గా తీసుకుని పని చేయాల్సిన రంగాల్లో రోజూ చూసే జాగ్రత్తలే కదా ఈ రోజు చూడకపోతే ఏమవుతుందని అనుకుంటారు. అలా జాతీయ రహదారులపై డ్రైవింగ్ చేసే.. ముఖ్యంగా ఈ హైస్పీడ్ బస్సుల్ని డ్రైవ్ చేసే వాళ్లు కూడా అదే నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే ప్రైవేటు బస్సు ప్రమాదాలు అదే పనిగా జరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో చాలా వరకూ ప్రమాదాల్లో ప్రయాణికులు బయటపడుతున్నారు. కర్నూలు ప్రమాదం నుంచి మాత్రం సగం మంది మాత్రమే బయటపడ్డారు.కార్ల ప్రమాదాల్లో ప్రాణాలు ఎక్కువగా పోతున్నాయని.. ఆలోచించి ఎయిర్ బ్యాగ్స్ వ్యవస్థను తీసుకు వచ్చారు. ఎయిర్ బ్యాగ్స్ వల్ల భారీ ప్రమాదాలు జరిగినా ప్రాణాలు నిలబడుతున్నాయి. అందుకే చిన్న కార్లలోనూ అన్ని సీట్లకూ ఎయిర్ బ్యాగ్స్ ఉండాలనే రూల్ తీసుకు వచ్చారు. ప్రైవేటు బస్సుల విషయంలోనూ ఇలాంటి జాగ్రత్తలు, సేఫ్టీ రూల్స్ పెట్టాల్సి ఉంది. అన్నింటి కంటే ముఖ్యంగా .. బస్సు సిబ్బంది ప్రమాదం జరిగిన వెంటనే పారిపోవడం కాకుండా.. చివరి ప్రయాణికుడ్ని కూడా రక్షించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంది. పారిపోతే ఎక్కడికిపోయినా పట్టుకొస్తారు. అదే అక్కడే ఉండి రక్షిస్తే కాస్త మానవత్వమైనా ఉందనుకుంటారు. జాగ్రత్తలు తీసుకుని ఇక ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తామని రాజకీయ నేతలు, అధికారులు చెబుతూ ఉంటారు. కానీ అది వారి వల్ల కాదు. ఎందుకంటే యాక్సిడెంట్స్ చెప్పి రావు. ఎంత గొప్ప డ్రైవర్ అయినా..ఆయన తప్పు లేకపోయినా ప్రమాదానికి గురికావొచ్చు. రోడ్డుపై జరిగే ప్రమాదాల్లో ఇతరుల తప్పిదాల వల్లే ఎక్కువ మంది ప్రమాదాలకు గురవుతూంటారు. అందుకే వాటిని ఆపలేరు.. కానీ ఇలాంటివి జరిగినప్పుడు.. శవాలపై పేలాలు ఏరుకున్నట్లుగా హడావుడి చేయకుండా.. మెల్లగా వ్యవస్థను మార్చుచేసేలా ప్రయత్నించాలి. సేఫ్టీ నార్మ్స్ పెంచాలి. ప్రయాణికులకు.. బస్సు సిబ్బందికి అవగాహన పెంచాలి. యజమానులకు బాధ్యత నేర్పాలి. అప్పుడే మెల్లగా మార్పు సాధ్యమవుతుంది.

# మరోసారి తీవ్ర వివాదాల్లో తెలంగాణ యూనివర్సిటీ



**నిజామాబాద్ అక్టోబర్25( వెలుతురు):** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని చిక్కుకుంది. వర్సిటీలో అక్రమ పదోన్నతుల తతంగం తెరపైకి రావడం, ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. 2014 నాటి వివాదాస్పద నియామకాలకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగానే, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కట్టబెట్టేం దుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.యూనివర్సిటీలో 2014లో జరిగిన నియామకాలు మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉన్నాయి. సుమారు 30 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలపై అప్పట్లో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకాలపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూపీ నెం. 11135 కింద కేసు విచారణలో ఉంది. ఈ నియామకాలు, తదనంతర చర్యలు కోర్టు తుది తీర్పునకు లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, వర్సిటీ అధికారులు ఆ వివాదాస్పద నియామకాల జాబితాలో ఉన్నవారికే ఇప్పుడు పదోన్నతులు ( కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్) కల్పించేందుకు ఫైళ్లను పరుగులు పెట్టిస్తున్నారని సమాచారం.పదోన్నతుల కోసం మొదట జీవో 14 ప్రకారం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ఇప్పుడు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు జీవో15ను కూడా తెరపైకి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పదోన్నతి పొందాలంటే నిర్దిష్ట సంఖ్యలో పరిశోధన పత్రాలు (రీసెర్చ్ పేపర్లు) యూజీసీ కేర్ లిస్టో ప్రచురితమై ఉండాలి. అయితే, ప్రస్తుతం పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి, కనీసం ఒక్కరికి కూడా నిబంధనల ప్రకారం సరైన పరిశోధన పత్రాలు లేవన్నది బహిరంగ రహస్యం. పాత జీవో ప్రకారం అవసరమైన అర్హతలు, పరిశోధన పత్రాలు లేకపోయినా, ఉన్నతాధికారులు కేవలం ముడుపులే కేంద్రంగా అనర్హులకు అందలమెక్కిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.వర్సిటీలోని కామర్స్, లా, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని విభాగాల్లో పదోన్నతుల కోసం స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క సోషల్ సైన్స్ విభాగానికి సంబంధించిన ఫైలును మాత్రం ఉన్నపళంగా ఆపివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లోలోపల జరుగుతున్న అవినీతి బాగోతమే దీనికి కారణమని వినిపిస్తుంది. స్వలాభం కోసం ఇష్టరీతిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఓ ముఖ్య పరిపాలనా అధికారి ఇదంతా నడిపిస్తున్నారని వర్సిటీ కోడై కూస్తోంది.ఒంటెద్దుపోకడలు పోతున్నా సదరు అధికారిపై, విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తూ సదరు అధికారి విద్యార్హతపైనే అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు. మూడేళ్ల కోర్సు రెండేళ్లలో ఎలా చేశారో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నామని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విచారణలో ఉండగానే , సదరు అధికారి సచ్చిల్లుడి మాదిరి, పదవులు, పదోన్నతులు అనుభవించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. పైపెచ్చు తానో నికార్సయిన అధికారిగా చెప్పుకుంటూ, కింది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం విశేషం.ఇలాంటి అధికారి వల్లనే, కోర్టు పరిధిలోనున్న పదోన్నతుల ఫైల్, మళ్లిపురుడు పోసుకుంటుందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల భాగోతంలో భాగంగా, గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా పనిచేసి సస్పెన్షన్కు గురైన ఓ సహ ఆచార్యుడికి (కామర్స్ విభాగం) సైతం పదోన్నతి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అతని సస్పెన్షన్ కాలాన్ని సర్వీసుగా ఎలా పరిగణలోకి తీసుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే తరహాలో రిజిస్ట్రార్గా గతంలో పనిచేసి, సస్పెన్షన్ వేటుకు గురైన మరో అధికారిపై ఇంతవరకు మెమో కూడా ఇవ్వని ఉన్నతాధికారులు, ఇప్పుడు ఆయనకు పదోన్నతి కోసం స్క్రూటినీ ఎలా నిర్వహిస్తారన్నది అంతుచిక్కడం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా వీరి సస్పెన్షన్ కాలాన్ని కూడా సర్వీసులోకి జోడిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పదోన్నతుల అక్రమాలకు బలం చేకూరుస్తున్నాయిఅక్రమాల తతంగం మొత్తం ఓ ప్రధాన పాలన అధికారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ఆయన ఒంటెద్దు పోకడల వల్లే వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ఇరకాటంలో పడుతున్నారని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస వసతులైన హాస్టళ్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించడంపై దృష్టి పెట్టలేని ఉన్నతాధికారులు, కోర్టు వివాదాల్లో ఉన్న నియామకాలకు, అర్హతలు లేనివారికి పదోన్నతులు కల్పించడం కోసం ఇంతగా ఆరాటపడటం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గవర్నర్ లేదంటే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పేషీ ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.లేదంటే తామే గవర్నర్ ను కలిసి, న్యాయం కోరుతామని హెచ్చరిస్తున్నారు. ఆందోళనకు సిద్ధమని ప్రకటిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, అనర్హులకు పదోన్నతులు రాకుం డా చూడాలని కోరుతున్నారు. సచ్చీలుడిగా నటిస్తూ, చాపకింద నీరులా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు పరిపాలన అధికారిపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రెగ్యులర్ ప్రొఫెసర్ల అర్హతలపై పూర్తి విచారణ జరపాలని, కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే, సదరు ప్రొఫెసర్లు రిటైర్డ్ అయితే, వాళ్ళు పొందిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు.2014 రిక్రూట్మెంట్ అక్రమమని కోర్టులో కేసులున్నపుడు, వాళ్ళ ఎంపికనే చెల్లదని వాదిస్తున్నప్పుడు, అర్ధరాత్రి జాబ్‌లో జాయిన్ అయిన ఉద్యోగు లకు, ఇంకా పదోన్నతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఇకనైనా వీసీ యాదగిరి రావు ఆలోచించి, వర్సిటీ పరువు గంగలో కలవకుండా చూడాలని విన్నవిస్తున్నారు. యూనివర్సిటీకి నష్టం చేకూర్చవద్దని కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యామండలి, వీసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ప్రస్తుతం విద్య శాఖ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే, అధికారులంతా జైలు ఊచలు లెక్కించక తప్పదని, దీన్ని వర్సిటీ అధికారులు గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. మరి ఉన్నతాధికా రులు ఏం చేస్తారో చూడాలి.

# కవిత బ్యాక్ స్టెప్



**హైదరాబాద్, అక్టోబర్25( వెలుతురు):** ఇటీవల కాలంలో తరచూ ఏదో విషయం మీద మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు కల్వకుంట్ల కవిత. కెసిఆర్ కుమార్తె ట్యాగ్ లైన్ తో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. ఇప్పుడు ఏకంగా సొంతంగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట ద్వారా ప్రజలతో మమేకం అవ్వడానికి ఆరాటపడుతున్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ఆమె అడుగులు వేస్తున్నారు. జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు ప్రకటించారు.కవిత చెప్పినట్టుగా జాగృతి అనేది రాజకీయ సంస్థ కాదు. రాజకీయ పార్టీ అంతకంటే కాదు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి ఆధ్వర్యంలోనే కవిత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత జాగృతి విషయంలో కవిత అంత వేగంగా అడుగులు వేయలేకపోయారు. అన్నిటికంటే ముఖ్యంగా జాగృతి కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించలేకపోయారు. ముఖ్యంగా పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచిన తర్వాత అప్పటివరకు జాగృతిలో పనిచేసినవారు తమకు ఎదుగుదల లేక ఇతర వ్యాపకాలు చూసుకున్నారు. గులాబీ పార్టీలో విభేదాలు రావడంతో కవిత తన దారి తాను చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లోగానే గులాబీ పార్టీ ఆమెను బయటకు పంపించింది. దీంతో గులాబీ పార్టీ ద్వారా తనకు లభించిన ఎమ్మెల్సీ పదవిని కూడా ఆమె వద్దనుకున్నారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామాను పంపించారు. అయితే ఇంతవరకు స్పీకర్ ఆ రాజీనామాను ఆమోదించలేదు.రాజకీయంగా సొంతంగా అడుగులు వేయాలని కవిత ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. జాగృతి జనం బాట పేరుతో ఆమె ఒక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ నేపథ్యంలో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ పెట్టే విషయంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ” జాగృతి పార్టీగా మారడం పెద్ద విషయం కాదు. పక్క రాష్ట్రమైన ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ప్రజలకు మంచి చేయాలి అనుకుంటే పార్టీ ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు కోరుకుంటే పార్టీ వస్తుంది. అందులో పెద్దగా ఇబ్బంది లేదని” కవిత వ్యాఖ్యానించారు. మొన్నటిదాకా రాజకీయ పార్టీ పెడతానని కవిత పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడేమో రాజకీయ పార్టీ గురించి ఈ తరహాలో మాట్లాడుతున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే కవితకు రాజకీయ పార్టీ పెట్టే ఉద్దేశం లేనట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఒక మహిళగా, మాజీ ముఖ్యమంత్రి కుమార్తెగా షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని పెట్టారు. ఆ తర్వాత ఆ పార్టీని కాంగ్రెస్లో కలిపేశారు. షర్మిల ఉదంతం కళ్ళ ముందు కనిపిస్తున్న నేపథ్యంలో పార్టీ ఏర్పాటు విషయంలో కవిత వెనకడుగు వేసినట్టు తెలుస్తోంది. అలాంటప్పుడు జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ఈ పొలిటికల్ స్టేట్మెంట్లు ఎందుకో అర్థం కావడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజకీయ పార్టీని నడపాలంటే భారీగా డబ్బు అవసరం పడుతుందని.. ఇప్పటికిప్పుడు అంత ఖర్చు పెట్టుకునే స్థాయి కవితకు లేదు కాబట్టే ఈ నిర్ణయం తీసుకొని ఉంటారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు

## నా దొంగమొగుడు తెల్లటి దుస్తులు వేశాడు

### ప్రశాంత్ నీల్ దుస్తుల ఫోటపై భార్య పోస్ట్ వైరల్



సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, ఎప్పుడూ తన సినిమాలతోనే కాదు, తన స్టైల్‌తో కూడా చర్చల్లో ఉంటారు. పుట్టింది బెంగళూరులో అయినా తెలుగు కుటుంబానికి చెందిన ప్రశాంత్ చిన్నప్పటి నుంచి టాలీవుడ్ ప్రభావంలో పెరిగాడు. ఆ ప్యాషన్‌నే ఆయన కెరీర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన దర్శకత్వం వహించిన కేజీఎఫ్ చాప్టర్ 1, 2, అలాగే సలార్ చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్‌గా నిలిచాయి. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ వర్కింగ్ టైటిల్ పేరుతో ఓ భారీ సినిమా తెరకెక్కిస్తున్నారు. అయితే ప్రశాంత్ నీల్ సినిమాల్లో ఒక కామన్ ఫీచర్ అందరికీ తెలుసు ఆయన సినిమాలు అన్నీ డార్క్ షేడ్, ఇంటెన్స్ మూడ్ లోనే ఉంటాయి. హీరో నుంచి సపోర్టింగ్ ఆర్టిస్టుల వరకు అందరూ బ్లాక్ డ్రెస్‌ల్లో కనిపిస్తారు. షూటింగ్ లొకేషన్లు కూడా పొగతో, బొగ్గు బ్యాక్‌డ్రాప్‌లతో నిండిపోతాయి. ఈ కారణంగా అభిమానులు సరదాగా 'నీల్‌కి ఈ బ్లాక్ మీద పిచ్చేంటి?' అని కామెంట్లు చేస్తుంటారు. అయితే, ఈ సారి మాత్రం ప్రశాంత్ నీల్ తన అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఎందుకంటే ఆయన మొదటిసారి నల్ల దుస్తులు వదిలేసి తెల్ల సాంప్రదాయ డ్రెస్‌లో కనిపించాడు. ఒక కుటుంబ వేడుకలో భాగంగా అలా రెడి అయ్యారు. ఆ లుక్ చూసిన ఆయన భార్య లిఖితా రెడ్డి ఎమోషనల్ అయి, వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫైనల్‌గా నా దొంగ మొగుడు తెల్ల బట్టలు వేసాడు అని సరదాగా రాసిన లిఖితా పోస్ట్ క్షణాల్లో వైరల్ అయిపోయింది. అభిమానులు కూడా ఆ ఫోటోపై ఫన్నీ, లవ్‌ఫుల్ కామెంట్లు పెడుతున్నారు. ఎప్పుడూ కఠినమైన, ఇంటెన్స్ లుక్‌లో కనిపించే ప్రశాంత్ నీల్ ఈ సారి సింపుల్ తెల్ల దుస్తుల్లో కనిపించడంతో, అభిమానులు 'సర్‌కి ఈ లుక్ సూపర్‌గా సూట్ అయ్యింది' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఖైదీ-2 సీక్వెల్‌లో బిజీగా లోకేశ్ కనగరాజ్



దర్శకుడు లోకేష్ కనగరాజ్ చివరిగా రజనీకాంత్ హీరోగా కూలీ అనే సినిమా చేశాడు. అతని గత సినిమాలతో పోలిస్తే, ఆ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. చెప్పుకోదగ్గ కలెక్షన్స్ వచ్చాయి, కానీ లోకేష్ కెరీర్‌లోనే అది వీకెస్ట్ వర్క్ అనే ముద్ర పడింది. ఈ సినిమా తర్వాత కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి చేస్తున్న సినిమా కూడా లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తాడని అందరూ భావించారు. అయితే, అది నిజం కాదని తర్వాత తెలిసింది. అయితే, ఎట్టకేలకు మరోసారి రజనీకాంత్ అనే సినిమా చేసి హిట్ కొట్టాలని ఆయన ప్రయత్నం చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. తాజాగా అందుతున్న సమాచారం మేరకు, లోకేష్ తన తర్వాతి సినిమాగా కార్తి హీరోగా నటించిన ఖైదీ సినిమాకి సీక్వెల్‌గా ఖైదీ 2 చేయబోతున్నాడు. ఈ సినిమా లోకేష్ కనగరాజ్ సినిమాకి యూనివర్స్‌లో భాగంగా ఉండబోతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా అధికారిక సమాచారం. కార్తి హీరోగా వచ్చిన ఖైదీ సినిమా అప్పట్లో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దానికి సీక్వెల్‌గా ప్లాన్ చేస్తున్నా, ఖైదీ 2 ఎలా ఉండబోతుందా అని ఆసక్తి రేగుతోంది.

## రాజాసాబా ప్రమోషన్‌లో కొత్త ఒరవడి

### ప్రత్యేకంగా షూట్ చేస్తున్న ప్రమోషన్ వీడియో

ప్రభాస్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఒక ఆసక్తికరమైన వార్త తెర మీదకు వచ్చింది. 'రాజా సాబ్' సినిమా విడుదలకు ముందు చిత్ర యూనిట్ మరో ట్రైలర్‌ను విడుదల చేయాలని యోచిస్తోంది. అయితే, ఈసారి ట్రైలర్ విషయంలో దర్శకుడు మారుతి ఒక సరికొత్త పద్ధతిని అనుసరించబోతున్నారు. సాధారణంగా సినిమాలలోని కీ షాట్స్‌తో ట్రైలర్ కట్ చేస్తుంటారు. కానీ, 'రాజా సాబ్' కోసం విడుదల చేయబోయే ఈ రెండో ట్రైలర్‌ను సినిమాలోని సన్నివేశాలతో కాకుండా, దీనికోసం స్పెషల్‌గా షూట్ చేయాలని దర్శకుడు మారుతి భావిస్తున్నారు.ఈ స్పెషల్ వీడియో ప్రమోషనల్ వీడియోలా ఉంటూనే, పూర్తిస్థాయి ట్రైలర్ అంత ఎఫెక్ట్‌ను కలిగించేలా డిజైన్ చేయబోతున్నారు. ఓ రకంగా చూస్తే, సినిమా ప్రమోషన్స్‌లో 'రాజా సాబ్' తో ఒక కొత్త ట్రెండ్ మొదలు కావచ్చు. అయితే ఇది పూర్తిగా కొత్త స్ట్రాటజీ అని చెప్పలేం. ఎందుకంటే సినిమా మీద ఆసక్తి కలిగించేలా ఉన్నా కొన్ని డైలాగ్స్, షాట్స్ తో చేసిన కొన్ని ట్రైలర్స్ ఇప్పటికే రిలీజ్ చేసి తర్వాత సినిమాలో అవి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ సినిమా విషయంలో కూడా దాదాపుగా అదే స్ట్రాటజీ ఫాలో అవ్వబోతున్నారు. ఈ వినూత్న ప్రమోషనల్ స్ట్రాటజీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.



## రెండులారీల థాంక్స్..అల్లు అర్జున్‌కు శివ రిప్లై

నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శివ నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. తెలుగు ఇండస్ట్రీ గురించి చెప్పాల్సి వస్తే.. 'శివ'కు ముందు.. తర్వాత అని చెబుతారని అన్నారు. ఈ రీరిలీజ్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి రెండు లారీల పేపర్స్ తీసుకెళ్లండి అని అభిమానులకు చెప్పారు. ఈ వీడియోను పోస్ట్ చేసిన నాగార్జున.. 'డియర్ అల్లు అర్జున్ .. రెండు లారీల థాంక్స్..' అని క్యాప్షన్ పెట్టారు.






# ది గర్ల్ ఫ్రెండ్..అందరికీ కనెక్ట్ అయ్యే కథ


రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది.

నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చిందని రాహుల్ రవీంద్రన్ అన్నారు. దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. ÷-లకైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.




## పురుషాధిక్యంలో మౌనమే సమాధానం

### కాజోల్ టాక్ షోలో జాన్వీ ఆసక్తికర విషయాలు



పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సిందేనని నటి జాన్వీకపూర్ అభిప్రాయపడ్డారు. తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్-బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

## ఆకట్టుకుంటోన్న బాహుబలి ట్రైలర్

పాన్ ఇండియాను ఊపేసిన బాహుబలి రెండు చిత్రాలు ఒక్కటిగా రాబోతున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'బాహుబలి' చిత్రాన్ని మరోసారి విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబర్ 31న మూవీని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయగా విపరీతంగా వైరల్ అవుతోంది. ఇద్దరు మిత్రులు.. ఒక సింహాసనం, ఇద్దరు మహిళలు.. ఒక యుద్ధం, రెండు వాగ్దానాలు.. ఒక ఉల్లంఘన, రెండు చిత్రాలు.. ఒక అనుభవం పేరుతో చిత్రబృందం ఆకట్టుకునేలా ట్రైలర్‌ను తీర్చిదిద్దింది.



# స్కాలర్షిప్ టెస్ట్2025, పేద విద్యార్థులకు ఫీజు రాయితీ తో కూడిన కార్పోరేట్ స్థాయి విద్య.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి.

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 25:**

పదోతరగతి విద్యార్థులకు నవంబర్ 2వ తేదీన శ్రీ చైతన్య స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని , ప్రతిభ ఆధారంగా ఫీజు రాయితీ, బహుమతులు ప్రధానం చేయనున్నట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కాలర్షిప్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో మొదటి ర్యాంకు సాధించిన వారికి బహుమతి గా లాప్టాప్ , 2 నుండి 10వ ర్యాంకు వారికి టాబ్స్ బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.

పదో తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100 శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను బహుమతులను అందించడం జరుగుతుందని తెలిపారు. శ్రీచైతన్యఐఐటి-జేఈఈ మెయిన్స్, నీట్ అకాడమీ కరీంనగర్ నందు తేది 02-10-2024న ఈ స్కాలర్షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతిభ, ఆర్థిక స్థోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటి-జేఈఈ మెయిన్స్, నీట్ ఎమ్సెట్ శిక్షణ తో పాటు ఇంటర్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో తమ శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ను





నిర్వహించుచున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 100 ఫీజు రాయితీ దీంతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ టెస్ట్ను విజయవంతం చేయడానికి తల్లిదండ్రులకు స్కూల్ యజయాన్యం తోడ్పాడాలని కొరారు. ఈ స్కాలర్ షిప్ టెస్ట్ను విజయవంతం చేయాలని అధ్యాపక , అధ్యాపకేతర బృందానికి తెలియజేశారు.

***స్కాలర్షిప్ టెస్టుకు హాజరయ్యే విద్యార్థులకు ముఖ్య గమనిక..***

పరీక్ష,రిజిస్ట్రేషన్ వివరాలు.... పరీక్ష ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వివరాలను నవంబర్ 1వ లేదా అంతకుముందే విద్యార్థులకు తెలియజేస్తారని తెలిపారు. అసక్తి https://forms.gle/rVc2mTjFDDwrdYnay Đo గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 98485 87584, 99123 49038, 9000993705, 98490 72929 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అనంతరం స్కాలర్ షిప్ కరపత్రులను (బ్రోచర్) అవిష్కరించారు. ( పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ చేసుకొని పరీక్ష రాసే విద్యార్థుల కోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో మొదటి బహుమతిగా ఎల్ఎడి టీవి, రెండో బహుమతిగా సైకిల్, ముడో బహుమతిగా మోబైల్ ఫోన్ ను ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.) ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య ల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియమ్ శ్రీనివాస్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

శ్రీ చైతన్య
IIT - JEE & NEET ACADEMY
KARIMNAGAR

TRANSFORMING LIVES THROUGH EDUCATION
SCHOLARSHIP TEST
(FOR 10TH CLASS STUDENTS)
ON 02-11-2025 (SUNDAY)
Exam Time:
10 A.M. to 11:30 A.M.
UPTO 100% FEE CONCESSION

Note:
1. First ranker will be rewarded with Laptop.
2. 2nd rank to 10th rankers will be rewarded with Tabs.
3. Along with rewards, fee concessions will also be offered to all the meritorious students those who secure ranks between 1 and 100.
4. A lucky dip will be held for all registrations, and an exciting prize will be awarded to the winner.



HON'BLE CHAIRMAN
SRI. M. RAMESH REDDY
AWARDED A LAPTOP TO LAST YEAR'S SCHOLARSHIP TEST TOPPER.

SCAN QR CODE FOR REGISTRATION
Use the below link for registration
https://forms.gle/rVc2mTjFDDwrdYna9
Note: Examination centers will be intimated to the registered students on or before 01st of November 2025.
Follow us on
sreechaitanya.official | sreechaitanya_official
98485 87584, 99123 49038, 90009 93705, 98490 72929



Chairman Mr. M. Ramesh Reddy Handovering Prices To The Rankers Of 2025-26 AY Scholarship Test

MERIT CONCESSIONS:
1. **1 to 10** Rankers will avail the benefits of free tuition fee along with the reward (Hostel/Day)
**Note:** Prizes will be awarded only to the students who enroll (take admission) in our college.
2. **11 to 20** Rankers will avail the benefits of **60%** concession on tuition fee. (H/D)
3. **21 to 30** Rankers will avail the benefits of **50%** concession on tuition fee. (H/D)
4. **31 to 40** Rankers will avail the benefits of **45%** concession on tuition fee. (H/D)
5. **41 to 50** Rankers will avail the benefits of **40%** concession on tuition fee. (H/D)
6. **51 to 100** Rankers will avail the benefits of 35% concession on tuition fee. (H/D)
**Note:** Admission fee will not be refunded.

OUR ACHIEVEMENTS:
- 95 Students got seats in Top NITs and IITs.
- 115 Students got seats in M.B.B.S, B.D.S & Agriculture in Top Colleges.
- 305 Students got seats in Top 10 Engineering Colleges in Telangana and Deemed Universities.
- 6 Students completed the CA Foundation and 1 Student completed CS Course.

**Note: Examination centers will be intimated to the registered students on or before 01st of November.**

OUR GROUP OF INSTITUTIONS
- Sree Chaitanya IIT-JEE/NEET Academy
- Sree Chaitanya Junior Colleges (Girls)
- Sree Chaitanya Junior Colleges (Boys)
- Sree Chaitanya Defence & Sports Academy
- Sree Chaitanya College of Engineering (CHTN)
- Sree Chaitanya Institute of Technological Sciences (CHTS)
- Sree Chaitanya Institute of Pharmaceutical Sciences (CHTP)
- Sree Chaitanya Degree & P.G. College (Co-education)
- Sree Chaitanya Women Degree & P.G. College

SCAN QR CODE FOR REGISTRATION
https://forms.gle/rVc2mTjFDDwrdYna9

SREE CHAITANYA
EDUCATIONAL INSTITUTIONS
KARIMNAGAR

FOR ADMISSIONS CALL:
98485 87584, 99123 49038,
90009 93705, 98490 72929
Y.N Rao Complex, Beside Surya Nursing Home, Opp: Mission Hospital, Christian Colony, Karimnagar.
Follow Us On Our Official Web Pages
sreechaitanya.official
sreechaitanya_official

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com